నేటి దినపత్రిక సూర్య

ఆదివారం 24 డిసెంబర్ 2023 పేజీలు 8

పల్నాడు జిల్లా

## ప్రజా గ్రాఫ్ తగ్గితే..

# మార్పు తప్పదు..!!

**నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**



- ఎమ్మెల్యేలకు తేల్చి చెప్పిన సిఎం జగన్
- గతం కంటే భిన్నంగా సుతిమెత్తని హెచ్చరికలు
- ప్రజల మెప్పు, సర్వేలలో గ్రాఫ్ పెరిగితేనే టిక్కెట్
- పద్ధతి మార్చుకోండి..తర్వాత నన్ను అనకూడదు
- వ్యతిరేక వార్తలపై అధ్యయనం చేస్తాం
- 85 శాతం పజ్రలు మన వెంటే ఉన్నారు
- ఎమ్మెల్యేల సమీక్షలో తేల్చి చెపుతోన్న అధినేత

2024 సార్వత్రిక ఎన్నికలు దగ్గరపడుతోన్న నేపథ్యంలో పార్టీ అధినేత స్వరంలో ఖరకు దనం కన్పిస్తోంది. ఒక వైపు ప్రతి పక్షం అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుని రంగంలోకి దిగుతోన్న క్రమంలో అధికార వైసిపి దానికి రెండింతలు స్పీడుగా పరుగెత్తాలని చూస్తుంది. ఈ మేరకు ఎమ్మెల్యేలను సిద్ధం చేస్తుంది. తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన జిల్లాల సమీక్షలలో సిఎం ఎమ్మెల్యేలకు దిశా నిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. పార్టీకీ, ప్రభుత్వం చేపడుతోన్న ంరపతి కార్యక్రమం ప్రభుత్వానికి ఎంతో ప్రతిష్టాత్మకమైందని ఇందులో ఎవరు అలక్ష్యం వహించినా సహించబోననిస్పష్టం చేసినట్లు సమాచారం అందుతోంది. ఈకక్రమంలో అన్నీ జిల్లాపై రివ్యూ చేసిన సిఎం ఉమ్మడి గుంటూరు జిల్లాలో 5 నుంచి 8 నియోజకవర్గాలలో గ్రాప్ పిడిపోయిందన్న విషయాన్ని వారి రిపోర్టులను ఎమ్మెల్యేలకు అందించినట్లు తెలుస్తోంది. వ్యక్తిగత రికార్డు కాకుండా వారి గ్రాఫ్ ఏ విధంగా పడిపోయిందన్న మెసేజ్ కూడా ఇచ్చినట్లు తెలుస్తోంది. వ్యక్తిగతంగా అందజేస్తానని చెపుతూనే గ్రాప్ పడిపోయిన వారికి టిక్కెట్లు ఇవ్వటం సాద్యం కాదని తేల్చి చెపుతుండటంతో ఎమ్మెల్యేలో వణుకు పుడుతోంది. ఇదిలావుండగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో కొందరు అలసత్వం వహిస్తున్న నేపథ్యంలో వారి గ్రాఫ్ పడిపోతుందన్న వాస్తవాన్ని గమనించలేక పోతున్నారని సిఎం వ్యాఖ్యానించడం, గ్రాఫ్ తగ్గడం, జనామోదం లేని ఎమ్మెల్యేలను కొనసా గించడం కుదరదని తేల్చి చెప్పడంతో ఇప్పుడు అందిరి దృష్టి గ్రాఫ్ పై పడింది. గతంలో జరిగిన గడపగడప రివ్యూలో సుమారు 25 మందిపై ఎమ్మెల్యేలు వెనుకబడటంతో వారిని హెచ్చరిం చన నేపథ్యంలో వారి వ్యవహారంను మార్చుకున్నట్లు సర్వేలో తేలింది. అయితే ముఖ్యమంత్రి నిర్వహిస్తున్న జిల్లాల రివ్యూలో 8 మంది ఎమ్మెల్యేల గ్రాప్ తగ్గిన వారు ఉన్నారు. వీరిలో రాజధాని జిల్లాతో పాటు పల్నాడు జిల్లా ఒకరి పేరు ఉన్నట్లు రూమర్లు రావడంతో ఆ ఎమ్మెల్యే ఎవరు అనే దానిపై చర్చ జరుగుతోంది.

**వ్యతిరేక వార్తలపై అధ్యయనం చేస్తాం:**
ఎమ్మెల్యేలపై వస్తున్న వార్తపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేస్తామని ముఖ్యమంత్రి చెప్పడంతో ఒక్కింత కొందరు ఎమ్మెల్యేలు ఉలిక్కిపడ్డట్లు సమాచారం అందింది. అయితే పాలకపార్టీపై కావాలనే కొన్ని మీడియా వ్యతిరేక వార్తలు రాస్తున్న నేపథ్యంలో వాటిని పరిగణలోకి తీసుకోను అయితే పక్షప34వఆతం లేని మీడియా సంస్థలు నియోజకవర్గాలపై నిష్పక్షపాతంగా స్టోరీలు ఇస్తున్నాయిని వాటిని పరిగణలోకి తీసుకుంటే రిపోర్టులు కూడా వారి స్టోరీలకు తేడా కనిపించడంలేదని అలాంటి వార్తలను పరిగణలోకి తీసుకుంటామిన ఎమ్మెల్యేలకు నర్మగర్భంగా చెప్పినట్లు తెలుస్తోంది.

**85 శాతం ప్రజలు మన వెంటే ఉన్నారు:**
85 శాతం ప్రజలు మన వెంటే

మిగతా 3వ పేజీలో




# ఏం తినేటట్టు లేదు..

**నిత్యవసర ధరల పెరుగుదలను ఆపేదెవరు..? - జిల్లాలో ధరలు నియంత్రణ కమిటీ వైఫల్యం**

"ఏం కొనే తట్టు లేదు ..ఏం తినేటట్టు లేదు.. నాగులో నాగన్న" అనే పాట గుర్తొస్తుంది ప్రస్తుతం నిత్యవసర ధరల పెరుగుదలను చూస్తుంటే. కట్టడి చేయాల్సిన ప్రభుత్వం చేతులు ముడుచుకుని కూర్చుంది. దీనివల్ల దారిద్ర రేఖకు దిగున ఉన్న ప్రజలు సరిపడ క్యాలరీల ఆహారం దొరకక ఆకలి చావులకు గురవుతున్నారు. ధరల నియంత్రణకు ప్రతి జిల్లాలో ఒక ప్రత్యేక కమిటీ ఉంటుంది. అది జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పనిచేస్తుంది. వివిధ శాఖలకు చెందిన 16 మంది అధికారులు సభ్యులుగా ఉంటారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం ఈ కమిటీ ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశం కావాలి. ధరల నియంత్రణపై చర్చించాలి. క్షేత్రస్థాయిలో పరిశీలించి ధరలను అదుపు చేయాలి. కానీ జిల్లాలో ఈ కమిటీ పర్యవేక్షించిన దాఖలాలు లేవు. ధరల అదుపునకు తీసుకున్న చర్యలు లేదు.

**నరసరావుపేట మేజర్ న్యూస్**

## 'ఆడుదాం ఆంధ్ర' లో

# ఉత్సాహంగా పాల్గొనాలి

**మండల ప్రత్యేక అధికారి వినుకొండ ఏడీఏ బి.రవిబాబు**

**నూజెండ్ల మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు అందించే దిశగా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసి, గ్రామీణ క్రీడాకారుల్లోని సత్తాను వెలుగులోకి తెచ్చేలా 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమంను అందుబాటులోకి తెచ్చినట్లు మండల ప్రత్యేక అధికారి వినుకొండ సహాయ వ్యవసాయ సంచాలకులు(ఏడీఏ) బోయపాటి రవిబాబు అన్నారు. మండల కేంద్రమైన నూజెండ్ల గ్రామ సచివాలయంలో

మిగతా 3వ పేజీలో



# మద్యం పై మాట తప్పిన జగన్




వినుకొండ, మేజర్‌న్యూస్: వైయస్ జగన్మోహన్ రెడ్డి నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతుందని, గ్రామాల్లో బెల్ట్ షాపులు విపరీతంగా పెరిగిపోయాయని మద్యం వలన పేద కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నయని, మేము అధికారంలోకి రాగానే రాష్ట్రంలో మద్యపానం దశలవారీగా ఎత్తివేస్తానని అలా జరగకపోతే వచ్చే ఎన్నికల్లో మిమ్మల్ని ఓట్లు అడగనని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చినటువంటి జగన్మోహన్ రెడ్డి నాలుగున్నర సంవత్సరాలు అవుతున్న మద్యం నిషేధం అనే ఊసే లేకుండా గ్రామాల్లో గుక్కెడు మంచినీళ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ప్రతి గ్రామంలో కూడా బెల్ట్ షాపులు వ్యతిరేకంగా పెరిగిపోయి పేదవారి బతుకులు చిన్నాభిన్నమవు తున్నయని, ఈరోజు మహిళా సమాఖ్య ఏ ఐ ఎస్ ఎఫ్, ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా ప్రెస్ మీట్ పెట్టి రాష్ట్ర ప్రభుత్వంపై మండిపట్టడం జరిగి ంది. ఈ సందర్భంగా మహిళా సమైక్య వినుకొండ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బూదాల చైతన్య మాట్లాడుతూ:" మద్యం షాపులు, బార్ షాపులు ఒక టైం అని లేకుండా రాత్రి ఒంటి గంట దాకా షాపులు తెరిచి ఉంచడం ఉదయాన్నే నాలుగు గంటలకు షాపులు తెరవటం, ఏల పాల లేకుండా మద్యం షాపులు తెరవడం వల్ల రాష్ట్రం మద్యాం ధ్రప్రదేశ్ ల తయారవుతుందని మహిళలు, పిల్లలు బజారుకు రావాలంటే మందుబాబులతో భయప డాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఎక్కడపడితే అక్కడ మందుబాబులు మందు కొనుక్కొని గుడని లేకుం డా, బడని లేకుండా, హెూటల్ అని లేకుం డా ఎక్కడబడితే అక్కడ పబ్లిక్ గా మద్యం సేవిస్తూ ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని దీనిమీద పోలీసు వారి గాని, ఎక్సేంజ్ వారు గానీ పట్టించుకోకపోవడం వల్ల మందుబాబులు భయం లేకుండా స్వేచ్ఛగా రోడ్ల మీదనే మందు తాగుతూ ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేస్తూ వాహనదా రులు ఇబ్బందులు పెడుతూ పలు ప్రమాదాలకు కూడా గురవుతున్నారని దీనివలన కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయని ఇదే పద్ధతిలో కొనసా గితే ఈనెల 29వ తారీఖున మహిళా సమైక్య, విద్యార్థి సమైక్య యువజన సమైక్య ఆధ్వర్య ంలో ఎక్సేంజ్ కార్యాలయాలు ముట్టడిస్తామని భూదాల చైతన్య ప్రభుత్వంపై మండిపడ్డారు". ఈ కార్యక్ర మంలో విద్యార్థి సమైక్య నాయకులు పులి శశి కుమార్, యువజన సంఘం నాయకులు తరు ణ్, అనిల్ ,భాస్కర్ మహిళా సమైక్య నాయకులు కొప్ప రపు రాణి, సిరిపురం రంగమ్మ పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మిన్లను మోసం చేస్తున్న జగన్ ప్రభుత్వం: మద్దిరాల గంగాధర్



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: సంక్షేమం పేరుతొ అధికారం లోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమం చేయకపోగా సంక్షోభాన్ని సృష్టించారని తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో నాయి బ్రాహ్మిన్ల సమస్యల పై గత ప్రభుత్వం చంద్రబాబు ఆధ్వర్యంలో నాయి బ్రాహ్మిన్లకు కార్పొరేషన్ ద్వారా ఒక్కొక్క సభ్యునికి సబ్సిడీ రూపంలో లక్ష రూపాయలు, బ్యాంక్ ఋణం ద్వారా లక్ష రూపాయలు మొత్తం కలిపి 2 లక్షల రూపాయలు కల్పించి, వారికి ఏ వ్యాపారం చేసుకోవటానికైనా వెసులుపాటు కల్పిస్తే, ఈ రోజు వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమం పేరుతొ 10వేల రూపాయలు ఇవ్వటం ఎలా సంక్షేమం అవుతొందని, దీని పై వైసిపి లో ఉన్న ప్రజా ప్రతినిధులు ఆత్మ పరిశీలన చేసుకోవాలని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వం ఇచ్చే 10 వేల రూపాయలు నాయి బ్రాహ్మిన్లు తమ షాపుల్లో పని చేసే వర్కర్స్ కు నెలకు 10వేలు పైనే జీతాలు ఇస్తుంటే, జగన్ ప్రభుత్వం ఏడాదికి 10వేలు ఇస్తూ సంక్షేమం అని చెప్పుకోవటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ రాష్ట్రం లో ఉన్న 610 దేవాలయాల్లో నాయీ బ్రాహ్మిన్లకు భాగస్వామ్యం ఆర్డినెన్స్ జారీ చేసిన జగన్ ప్రభుత్వం ఉన్న వాళ్ళను తొలగించిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జిల్లా జాయింట్ కలెక్టర్ చైర్మన్ గా, అడిషనల్ ఎస్పీ మెంబర్ గా, డి ఆర్ డి ఏ పిడి మెంబర్ గా, ఇడి బిసి కార్పొరేషన్, డివిసి డబ్ల్యూ ఓ, రీజనల్ బ్యాంక్ మేనేజర్ అదేవిధంగా ఆల్ మున్సిపల్ కమిషనర్స్ తో ప్రతి రెవెన్యూ డివిజన్ కి ఒక పురుషుడు మెంబర్ గా, జిల్లా కి ఒక మహిళా చొప్పున సంక్షేమ కమిటీలో స్థానం కల్పించి, ఆ జిల్లాలో జరిగే నాయి బ్రాహ్మిన్ల సమస్యల పై ప్రతి మూడు నెలలకి జాయింట్ కలెక్టర్ చైర్మన్ గా ఉన్న వెల్ఫేర్ కమిటీ సమావేశంలో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించే మార్గాలు ఉన్నాయని, నేడు వైసిపి వచ్చిన నుండి ఒక్క చోట కూడా సంక్షేమ కమిటీ వేయలేదని, సంక్షేమమే నామినేట్ చేయనిది సంక్షేమం ఎక్కడ నుంచి వస్తుందని, నాయి బ్రాహ్మిన్లకు బి ఆర్ అంబెడ్కర్ రాజ్యంగంలో చంద్రబాబు నాయుడు లక్ష రూపాయలు సబ్సిడీ ఇస్తే, రాజా రెడ్డి రాజ్యంగంలో జగన్ 10వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని అన్నారు. కోవిడ్ సమయంలో నాయి బ్రాహ్మిన్లకు 10వేలు అప్పుగా ఇచ్చారు. బ్రాహ్మణులకు 5 వేలు ఉచితంగా ఇచ్చారని, దేవాదాయ శాఖలో న్యాయం జరగటం లేదన్నారు. ఇప్పటికైనా నాయి బ్రాహ్మిన్లకు కార్పొరేషన్ల ద్వారా సరిపడా నిధులు కేటాయిం చాలని, లేని పక్షంలో రాష్ట్రంలో ఉన్న నాయి బ్రాహ్మిన్ల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని వైసిపి ప్రభుత్వాన్ని మద్దిరాల గంగాధర్ హెచ్చరించారు.

## గార్డ్స్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ

నాదెండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని గణపవరం, చౌటు పాలెం లో ఉన్న బైబిల్ ఫెయిత్ లూథరన్ చర్చిలో , స్థానిక స్వచ్ఛంద సేవా సంస్థ జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా శనివారం పేదలకు, వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ జరిగింది. తొలుత చర్చి పాస్టర్ రెవరెండ్ జి. పీటర్ ప్రత్యేక క్రిస్మస్ సందేశం వినిపిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన నాదెండ్ల మం డల తహసీల్దార్ ఎన్. నాగ మల్లీశ్వరావు మాట్లాడుతూ గార్డ్స్ చేస్తున్న సేవలు కొనియాడారు. పేదలను అదుకోవడమంటే భగవంతునికి సేవ చేయటమే అన్నారు. మరో అతిధి మాజీ ఏజిపి దాసరి చిట్టిబాబు మాట్లాడుతూ ప్రతి ఏటా ఇదే చర్చిలో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా పేదలకు నూతన వస్త్రాలు ఇస్తున్నట్టు తెలిపారు. అనంతరం 40 మందికి చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు గేరా యాకోబు, రాష్ట్ర ఆరోగ్య శాఖ ప్రోగ్రాం ఇంచార్జీ పలతోటి వినయ్ కుమార్, సొసైటీ సభ్యులు జె.బుల్లిబాబు, కుల్లి రాజా, ఎన్ దానయ్య, గోపి, నాగరాజు, తుర్లపాడు గ్రామ మాజీ సర్పంచ్ వడ్లన సతీష్ చంద్ర, సంఘ పెద్దలు తాడిగిరి కొటేశ్వరావు, కాంద్ర సోంబాబు, మేరిగా సుధాకర్, గుంటి జాన్, దర్శి వెంకట్రత్నం, మెడిద సురేష్, కమిటీ సభ్యులులతోపాటు సంఘస్థులు పాల్గొన్నారు.



## ఘనంగా రాష్ట్ర స్థాయి క్రీస్తు గాన లహరి



వినుకొండ, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జీవనజ్యోతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వినుకొండ జాషువా కళా ప్రాంగణం నందు రాష్ట్ర స్థాయి క్రీస్తు గాన లహరి కార్యక్రమం పోటీలు 22వ తారీకు నుండి 24 వ తారీకు వరకు జరుగుచున్న పల్నాడు జిల్లా సాంస్కృతిక శాఖ డిడి సోంపల్లి ఓబుల నాయుడు ప్రారంభించారు ఈ సందర్భంగా గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథిగా హాజరైన వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు నగదు బహుమతులు అందజేశారు మొదటి బహుమతి హనుమాన్ %ఝ% . జ్యోతి చాటగడ్డ పాడు పదివేల రూపాయలు రెండవ బహుమతి ఏడు వేల రూపాయలు రత్న కుమార్ గోవాడ మూడో బహుమతి సురభి ప్రభావతి దాచేపల్లి ఐదువేల రూపాయలు అందించారు సందర్భంగా వారు మాట్లాడుతూ యేసు క్రీస్తు అందరికీ ప్రభువు అని ప్రతి ఒక్కరు సంతోషంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో సమస్త అధ్యక్షులు మంద వెంకట్రావు అధ్యక్షత వహించగా క్రిస్మస్ సందేశాన్ని పాస్టర్ గల్లా అబ్రహం, హైద్రాజులు అందజేశారు మరియు మిర్చి యార్డ్ చైర్మన్ బత్తుల చిన్నబ్బాయి ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ నెంబర్ వట్టపు మరియదాసు ఎండి నిరంజన్ యాదవ్ జెడ్పిటిసి కో ఆప్షన్ నెంబర్ గుండాల స్వేన%శీ% జాషువా సమాఖ్య అధ్యక్షులు సిహెచ్ జానసుందర్రావు కార్యదర్శి రెడ్డిబోయిన ప్రసన్న కుమార్ అట్లూరి విజయ్ కుమార్ ఇన్చార్జి ఎంపీపీ మానిక నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## "ఆడుదాం ఆంధ్ర" ప్రత్యేక ర్యాలీ




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: "ఆడుదాం ఆంధ్ర" ప్రోగ్రాంకు సంభం దించి సత్తెనపల్లి పట్టణంలో శనివారం ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. అనంతరం గార్లపాడు బస్ స్టాండ్ సెంటర్లో సచివాలయ ఉద్యోగులు, పురపాలక శాఖ అధికారులు, విద్యార్థులు మానవహారంగా ఏర్పడి, కార్యక్రమం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. మున్సిపల్ కమిషనర్ షమ్మి మాట్లాడుతూ... ఆడుదాం ఆంధ్ర ప్రోగ్రాంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్, నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యలో విప్లవాత్మకమైన మార్పులు



వినుకొండ రూరల్, మేజర్‌న్యూస్: ఏనుగుపాలెం లో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలలో చదువు చున్నవారికి మాత్రమే ఇంటరాక్టివ్ పానల్ బోర్డు ద్వారా అత్యుత్తమ విద్య మరియు టాబ్ ద్వారా పాఠ్యాంశాలను అర్థం చేసికోగలరని ముఖ్య అతిధి నాగండ్ల రాజా అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ట్యాబులు ఉపయోగించే విద్యార్థులు ఉన్నత స్థితికి వెళ్ళాలని ఎంపీటీసీ సభ్యురాలు శ్రీమతి మొండితోక మరియమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాదినేని వెంకటలక్ష్మి, విద్యాకమిటి చైర్మన్ రావులపల్లి కోటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు జే. ఎలిషా, భౌతిక శాస్త్ర ఉపాద్యాయిని శైలజ, మురళి కృష్ణ, వెంకటరమణ పాల్గొన్నారు.

## 12వ రోజుకు చేరిన అంగన్వాడీలు సమ్మె



వినుకొండ, మేజర్‌న్యూస్: రిలే నిరాహార దీక్షలు 12వ రోజుకు చేరుకున్నాయి. కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ హాజరై అంగన్వాడీలకు 26 వేల కనీస వేతనం గ్రాడ్యుటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ మొదలైన న్యాయమైన డిమాండ్స్ నెరవేర్చకపోతే సమ్మెను మరింత ముందుకు తీసుకువెళ్తామని అన్ని ప్రజా సంఘాల మద్దతుతో మరింత ఉధృతంగా కొనసాగుతుందని మీరు మటన్ నొక్కడం చేతనైన అంతే అంగన్వాడీలకు కూడా నొక్కాలని లేకపోతే అంగన్వాడీలం దరూ కలిసి నిన్ను గద్దె దించేందుకు బటన్ నొక్కుతారని హెచ్చరించారు కార్యక్రమం లో సిఐటియు నుండి హనుమంత రెడ్డి ఆంజనేయులు శివరామకృష్ణ బండి కోటయ్య మరియు ఆయాబుఖాన్ ఏఎల్.ప్రసన్నకు మారి, ఏఐటీయూసీ నుండి పద్మ రమాదేవి హాజరై నిరసన తెలిపారు.

## 100మంది భక్తులు దత్త మాలధారణ



చిలకలూరిపేట, మేజర్ న్యూస్ పట్టణంలోని పురుషోత్తమ పట్నంలో ఉన్న షిర్డీ సాయి బాబా మందిరంలో ధరణి శ్రీ గో సంరక్షణ శాల, దత్త పీఠం ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం దత్త మాల ధారణ జరిగింది. దాదా పు 100 మందికి పైగా భక్తులకు ప్రధాన అర్చకులు మురికిపూడి లక్ష్మి నారాయణ దత్త ధారణ చేశారు. వీరు 16 రోజుల పాటు దీక్షలో పాల్గొని 17నాలక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో ఇరుముది నిర్వహి స్తారు. ఈ కార్యక్రమంలో ధరణిశ్రీ గో సంరక్షణ శాల చైర్మన్ బత్తినేని శ్రీనివాసరావు, రవి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా గ్రాఫ్ తగ్గితే.. మార్పు తప్పదు..!!

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నారని ముఖ్యమంత్రి జగన్ వెల్లడించారు. ప్రతి సర్వేలో మనకు అనుకూలంగా ఉందని 175 స్థానాలు దక్కించుకునే లక్ష్యంతో ప్రతి ఒక్కరు పనిచేయాలని సూచించినట్లు తెలుస్తోంది. రాజధాని జిల్లానే కాకుండా పల్నాడులో పూర్తి స్థాయి ఆధిపత్యాన్ని నిరూపించాలని కూడా పల్నాటి ఎమ్మెల్యేలకు సూచించినట్లు తెలుస్తోంది. జనవరి మాసంలో పల్నాడుకే ఆణిముత్యం అయిన మెడికల్ కళాశాల ప్రారంభోత్సవంకు ముఖ్యమంత్రి జగన్ వచ్చే అవకాశం సమాచారం అందుతోన్న నేపథ్యంలో పల్నాడు ఎమ్మెల్యేలు రెస్టు లేకుండా తిరుగుతున్నారు. ముఖ్యంగా గురజాల, మాచర్ల , ఎమ్మెల్యేలే కాకుండా నర్సరావుపేట ఎమ్మెల్యే కూడా నియోజకవర్గఆలలో విస్తృత పరంస్థ్యలను చేస్తున్నారు. ఈక్రమంలో రానున్న ఎన్నికలే లక్ష్యంగా ప్రతి ఒక్కరు సమన్వయంతో ముందుకు సాగితే ముఖ్యమంత్రికి పల్నాడు జిల్లాను గిఫ్టుగా అందించాలన్న భావనను జిల్లా అధ్యక్షేడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది.

# 'ఆడుదాం ఆంధ్ర'లో ఉత్సాహంగా పాల్గొనాలి

(మొదటి పేజీ తరువాయి)

సిబ్బందికి సమావేశం నిర్వహించారు. మండలంలోని 15 గ్రామ సచివాలయాల పరిధిలో ఐదు క్రీడాంశాల్లో (క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ డబుల్స్) 3187 మంది క్రీడాకారులును ఆడుదాం ఆంధ్ర పోర్టల్ నమోదు చేసినట్లు తెలిపారు. 100 శాతం క్రీడాకారులును నమోదు చేయాలని సిబ్బందికి ఆయన సూచించారు. జట్టుల ఎంపిక, క్రీడా సామగ్రి పంపిణీ త్వరితగతిన పూర్తిచేయాలని తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు క్రీడా మైదానాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు తెలియజేసారు.గ్రామంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం పై ర్యాలీ నిర్వహించారు. అనంతరం రవ్వారం గ్రామంలో అంగన్వాడీ సెంటర్ ను సందర్శించి, గర్భిణీ స్త్రీలు, బాలింతలుకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేశారు. స్థానిక రైతు భరోసా కేంద్రంలో పంట నష్టం వివరాలు నమోదు పై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టి.వీరభద్రాచారి,హెడ్ మాస్టర్ శ్రీనివాసరావు, ఈవోపిర్డీ రవి కుమార్, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ రత్నం, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఇన్యాసమ్మ, ఏపీవో నాగేశ్వరరావు,ఏఈవో ఎలీషా, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం



**మాచర్ల, మేజర్ న్యూస్ :** ఏఐసీసీ అధ్యక్షుడు ఆదేశాల మేరకు మండలంలోని కొత్తపల్లి, ద్వారకపురి, రేగులవరం తండా, లచ్చుంబాయి, అచ్చమ్మకుంట గ్రామాలలో మాచర్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు శనివారం ఇంటింటికి ప్రచార కార్యక్రమం చేపట్టారు. రాహుల్ గాంధీ, మరియు ఖర్గే సందేశాన్ని ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే హామీలనుమూడు లక్షల రుణమాఫీ, 500 కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, ప్రత్యేక హెూదా, విభజన హామీలు అమలు దాదాపు 500 కుటుంబాలకు చేరవేశారు. క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీపై ఎన్నో ఆశలు పెరిగాయని ముఖ్యంగా తెలంగాణ ఎన్నికల తరువాత ప్రజల్లో ఉత్సాహం, నమ్మకం మరింత పెరిగాయి అని ఇన్చార్జి రామచంద్ర రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వంగపాటి నాగరాజు, గాదే పుల్లారెడ్డి, చిమట వెంకటేశ్వర్లు, షకీర్, నూరుల్లా తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ సందర్భంగా చీరలు పంపిణీ



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** వెల్దుర్తి మండల కేంద్రమైన వెల్దుర్తిలో డప్పు, జానపద కళాకారుల అధ్యక్షుడు ఆదిరాల ఆదాం ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు శనివారం చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదాం మాట్లాడుతూ క్రిస్మస్ ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే పెద్ద పండుగని, క్రిస్మస్‌ను పురస్కరించుకొని పేదలకు వస్త్రాలు పంపిణీ చేయడం ఆనందదాయక మన్నారు. ప్రతి ఒక్కరూ క్రిస్మస్ను సంతోషంగా జరుపుకోవాలని ఆయన కోరారు.

# ఏం కొనేతట్టు లేదు.. ఏం తినేటట్టు లేదు..

**నరసరావుపేట మేజర్ న్యూస్**

కరోనా తర్వాత పెరిగిన ధరలు అదుపులోకి రాలేదు. పైగా రోజు రోజుకి పెరుగుతూనే ఉన్నాయి. ఉదయం లేచింది మొదలు పాలు కొనుగోలు నుంచి.. పడుకునే ముందు వేసుకునే మందులు వరకు ధరల స్థిరీకరణ లేదు. రెండు రోజుల ముందున్న ధర కూడా మరుసటి రోజు లేకపోవడం విశేషం. అయితే ధరల పెరుగుదలకు రాష్ట్ర ప్రభుత్వాలు మూల్యం చెల్లించుకుంటున్నాయి. ఒక అంచనా ప్రకారం నిత్యవసరాల ధరలు దాదాపు 11 శాతం పెరిగాయి. కానీ కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ముందుగానే మేల్కొన్నాయి. కానీ ఏపీలో మాత్రం ఆ పరిస్థితి లేదు. వాస్తవం చెప్పాలంటే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ధరలు అదుపులోకి రావడం లేదు. దీంతో సామాన్యుడికి ఏం తినాలో.. ఏం కొనాలో అర్థం కాని పరిస్థితి. ఆదాయ వనరుల పెరిగే పరిస్థితులు కానరాకపోయినా.. ధరలు మాత్రం కొండెక్కు తున్నాయి. గతంలో జేబులో డబ్బులు వేసుకుని సంచి తో సరుకులు తెచ్చుకునేవారు. కానీ ప్రస్తుతం సంచి తో డబ్బులు తీసుకెళ్లి జేబులో సరుకులు తెచ్చుకునే పరిస్థితి రావడం దురదృష్టకరం. ధాన్యం ధరలు ధైర్యంగా ఉండగా.. బియ్యం ధరలు మాత్రం పైపైకి వెళుతున్నాయి. అంటే రైతు వద్ద ఉన్న ధాన్యం.. బియ్యం గా మారే క్రమంలో దళారులుగా ఉన్నవారు బాగుపడుతున్నట్టు ఇట్టే అర్థం అవుతుంది. పప్పులు, కూరగాయలు, నూనెలు వంటి వాటి విషయంలో చెప్పనక్కర్లేదు. నానాటికీ ఇవి ఖరీదైన వస్తువులుగా మారుతున్నాయి. కానీ ధరలు నియంత్రించాల్సిన ప్రభుత్వం చేతులెత్తేస్తుంది. రకరకాల రాజకీయ కారణాలతో అటువైపు చూడడం మానేస్తుంది. దీంతో వ్యాపారులు, దళారులు కుమ్మక్కై కృత్రిమ కొరత సృష్టించి మరి సొమ్ము చేసుకోవడం విశేషం.

**కమిటీ వైఫల్యం**

వాస్తవానికి ధరల నియంత్రణకు ప్రతి జిల్లాలో ఒక ప్రత్యేక కమిటీ ఉంటుంది. అది జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పనిచేస్తుంది. వివిధ శాఖలకు చెందిన 16 మంది అధికారులు సభ్యులుగా ఉంటారు. జిల్లా పౌర సరఫరాల అధికారి కన్వీనర్ గా, అదనపు పాలన అధికారి, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ, ఉద్యానవన శాఖ, మార్క్ఫెడ్, పౌర సరఫరాల సంస్థ డిఎం, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులతో పాటు నిత్యవసర సరుకులతో సంబంధం ఉన్న అధికారులు ఈ కమిటీలు సభ్యులుగా వ్యవహరి స్తారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం ఈ కమిటీ ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశం కావాలి. ధరల నియంత్రణపై చర్చించాలి. క్షేత్రస్థాయిలో పరిశీలించి ధరలను అదుపు చేయాలి. కానీ ఏపీలో ఒక్కజిల్లాలో కూడా ఈ కమిటీ పర్యవేక్షించిన దాఖలాలు లేవు. దీంతో వ్యాపారులు, దళారులు రెచ్చిపోతున్నారు. నిత్యవసర ధరలు పెంచి, కృత్రిమ కొరత సృష్టించి మరి ప్రజలను దోచుకుంటున్నారు.

**చిరు వ్యాపారులకు కష్టం**

మైదా 50 కేజీల బస్తా మూడేళ్ల ముందు రూ.1,300గా ఉండేది. ఇప్పుడు అది రూ.1,900. ఆయిల్ కూడా బాగా రేటు పెరిగింది. 70 రూపాయలు ఉండే పామాయిల్ ఇప్పుడు రూ.100. బియ్యం పిండి కిలో ఒకప్పుడు రూ.15 ఉండేది. ఇప్పుడు అది రూ.22. అప్పటికంటే ఇప్పుడు వ్యాపారం బాగా తగ్గిపోయింది. లాభాలు కూడా పూర్తిగా పడిపోయాయి. అన్నీ రేట్లు పెరగడంతో మేం కూడా రేట్లు పెంచాల్సి వచ్చింది అని ఒక చిరు వ్యాపారి తెలిపారు. మరోవైపు ప్రజలు కూడా స్వీట్లు కొనేందుకు ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తున్నారని ఆమె అన్నారు. "బియ్యం, పప్పులు లాంటి నిత్యావసరాలు కూడా ధరలు పెరగడంతో స్వీట్లు కొనేందుకు ప్రజలు లెక్కలేసుకుంటున్నారు. గతంలో రెండు కేజీలు కొనేవారు ఇప్పుడు కేజీ లేదా అరకేజీ కొంటున్నారు. ఒకప్పుడు వంట మాస్టర్ రూ.400కు వచ్చేవాడు. ఇప్పుడు రూ.700 నుంచి రూ.800 అడుగుతున్నారు. కరెంటు బిల్లులు కూడా పెరిగాయి. ఒకప్పుడు కరెంటు బిల్లు రూ.2,500 వచ్చేది. ఇప్పుడది రూ.4,000 వరకు పెరిగింది"అని అన్నారు.లాభాలు పడిపోవడంతో సిబ్బందిని తగ్గించుకుని తామే ఆ పనులు కూడా చేసుకుంటున్నామని ఒక వర్కరు చేసే పనిని తామే చేసుకోవడం వల్ల ఆ మేరకు డబ్బులు కలిసివస్తాయని పిల్లల చదువుకు ఆ డబ్బులు పనికొస్తాయని అన్నారు. నిత్యవసర ధరలపై నియంత్రణ లేకపోవడం వల్ల అన్ని వర్గాల ప్రజలపై తీవ్ర భారం పడింది. చిరు వ్యాపారుల మనుగడ కూడా కష్టంగా మారింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిత్యవసర ధరలను నియంత్రణలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

## జర్నలిస్టులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి: ఏపీయూడబ్ల్యూజే

**మాచర్ల టౌన్ మేజర్ న్యూస్ :** ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడుతున్న జర్నలిస్టులపై పాలకులు దాడులకు పాల్పడటం దుర్మార్గమైన చర్య అని దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఏపీయూడబ్ల్యూజే పల్నాడు జిల్లా అధ్యక్షులు డి భువన్, కన్వీనర్ విద్యాధరణి మురళి అన్నారు. ఈ నెల 21న పట్టణంలో ఆంధ్రజ్యోతి విలేఖరి ఆది విష్ణు యాదవ్, ప్రైమ్9 టీవీ రిపోర్టర్ పాటిబండ్ల కేశవ్ పై జరిగిన దాడిపై వారు తీవ్రంగా స్పందించారు. ఫ్యాక్షన్ మూకలు ప్రజలను భయభ్రాంతులను చేస్తూ అలజడి చేస్తున్న ఘటనలను చిత్రీకరిస్తున్న విలేఖరులను అసభ్య పదజాలంతో దూషిస్తూ దాడిచేయటాన్ని తీవ్రంగా ఖండి స్తున్నామన్నారు. దాడికి పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే కార్యాలయం నుండి నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతూ ప్రారంభమైన ర్యాలీ తహసిల్దార్ కార్యాలయం వరకు సాగింది. అనంతరం ఎం.ఆర్ఓ మహమ్మద్ హుస్సేన్ కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఐజేయూ సభ్యులు గాడిపర్తి శ్రీనివాసరావు, రాష్ట్ర చిన్న పత్రికల సంఘం రాష్ట్ర కోశాధికారి వి నర్సరాజు, జిల్లా జాయింట్ సెక్రెటరీ మాగులూరి రాంబాబు, నియోజకవర్గ సెక్రటరీ పఠాన్ జాన్ ఖాన్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు బత్తిన మల్లికార్జునరావు, వై రామచంద్రారెడ్డి, కొత్తమాసు శ్రీరామమూర్తి, బహటం శేషు, బూతుకూరి రామచంద్రారెడ్డి, సొంతవరపు లక్ష్మీనారాయణ, పూజల



వెంకటరామయ్య, కేతావత్ చందు నాయక్, ఖమ్మంపాటి మోహన్రావు, ఉప్పు ప్రసాద్, ఉప్పుతోల రమేష్, షేక్ అక్బర్,గణేష్, పల్నాడు జానీ,డొక్క రాజేష్, లక్ష్మణ్, ఓరుగంటి చెన్నకేశవరావు, మాచర్ల రూబెన్, ముక్కంటి, మాచర్ల దానేలు, చెన్నారెడ్డి, షేక్ సత్తార్, కోట యోహాన్, షేక్ జానీ భాష,కోవూరి శ్రీనివాసరావు, ఎన్ టివి భాష, కరిముల్లా, పుల్లారెడ్డి, మాచర్ల రత్నం, అల్లి అన్నారావు, కంభంపాటి ప్రేమ్ కుమార్,బీర్నీడి శ్రీనివాసరావు, ఆలేటి సామ్యేల్, పరిమళ విజయకుమార్, గంజర్ల ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గౌరవంతో కూడిన వేతనం ఇవ్వాలి

**ఈపూరు మేజర్ న్యూస్ :** గౌరవంతో కూడిన వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు జిల్లా రైతు సంఘం జిల్లా కార్యదర్శిగోపాల్ రావు అన్నారు. ఈపూరు ఐసిడిఎస్ కార్యాలయం వద్ద 12వ రోజు అంగన్వాడీల సమ్మెలో భాగంగా శనివారం నిరాహార దీక్ష చేశారు. దీక్ష శిబిరంలో పాల్గొన్న గోపాలరావు మాట్లాడుతూ అంగన్వాడీలకు వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చి మాట నిలబెట్టుకోవాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు హనుమంత రెడ్డి, అంగన్వాడి యూనియన్ నాయకులు శ్రీ లక్ష్మీ,వెంకటరమణ, గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.



## హెచ్ఐవి బాధితులకు సరుకులు పంపిణి




**దాచేపల్లి మేజర్ న్యూస్ :** దాచేపల్లి పట్టణంలో గవర్నమెంట్ హాస్పటల్ నందుదాచేపల్లి మాజీ సర్పంచ్ తంగెళ్ళ శ్రీనివాసరావు ఆయన స్నేహితుల ఆధ్వర్యంలో హెచ్ఐవి బాధితులకు హెచ్ఐవి బాధితులకు సరుకుల పంపిణీ చేశారు. సుమారు50 మంది హెచ్ఐవితో బాధపడుతున్న వారికి తంగెళ్ల శ్రీనివాసరావు ఆయన వంతు సహాయం గా బియ్యం గోధుమ పిండిరాగి పిండి శనగ నూనె బెల్లం యాపిల్ అరటి పండ్లు సున్నుండలు కందిపప్పును తంగేళ్ల శ్రీనివాసరావు బాధితులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులకు మనోధైర్యాన్ని నింపి కొన్ని సూచనలను ఇవ్వడం జరిగింది. ఈ విధంగా విటమిన్స్ కలిగిన పదార్థాలను తీసుకోవడం ద్వారా జరిగే ప్రయోజనాల గురించి ఆయన ఆయా బాధితులకు వివరించడం జరిగింది.

# ఘనంగా ముక్కోటి ఏకాదశి









వినుకొండ, మేజర్‌న్యూస్: పట్టణం లోని శ్రీనివాస్ నగర్ లో వేంచేసి ఉన్న శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పూజల వేడుకలు అత్యంత ఘనంగా వైభవంగా నిర్వహించారు.ఏకాదశి పూజలో వేడుకల్లో వినుకొండ శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు హాజరై ప్రత్యేక పూజలు చేశారు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతోనే వినుకొండ ఇంతగా అభివృద్ధి చేశామని రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతో పాటుగా ప్రజలకు స్వామివారి ఆశీస్సులు నిండుగా ఉండాలంటూ ఆకాంక్షించారు కమిటీ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు. శ్రీనివాసునికి ప్రత్యేక అలంకరణ అనంతరం తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించినట్లు ఆలయ అర్చకులు శ్రీనివాస శ్రావణ్ కుమార్ తెలుపగా. శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు అత్యంత ఘనంగా జరిపినట్లు ట్రస్టు అధ్యక్షులు రెడ్డి బంగారాయతో పాటు సెక్రటరీ కృష్ణ సుబ్బారావు పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు రెడ్డి బంగారయ్య సెక్రటరీ అచ్యుత కృష్ణ సుబ్బారావు కోశాధికారి కాళ్ళ రామ కోటేశ్వరరావు మరియు కమిటీ సభ్యులు స్వామివారి



సేవకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**ముక్కోటి ఏకాదశి వేడుకల్లో బొల్లా**

పట్టణంలోని శ్రీనివాసనగర్ నందు శ్రీ అలివేలిమంగా పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శనివారం ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉత్తర ద్వార గుండా స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించిన వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు . వారితో పాటు నియోజకవర్గ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

**రాజుపాలెంలో...**

రాజుపాలెం ప్రతినిధి, మేజర్‌న్యూస్: వైకుంఠ ఏకాదశి పండుగ సందర్భంగా మండల కేంద్రమైన రాజుపాలెంలో వేంచేసి ఉన్న పద్మావతి, గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం శనివారం తెల్లవారుజాము నుండి మధ్యాహ్నం వరకు భక్తులతో కిటకిటలాడింది. శనివారం తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు, బాలాజీ టెంపుల్ ట్రస్టీ పొత్తూరి వెంకటరమ సుబ్బారావు దంపతులు భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశారు. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్క రించుకొని ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరిం చారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాల ను ఏర్పాట్లు చేశారు. భక్తులు వేలాదిమందిగా ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చిట్టా విజయభాస్కర్ రెడ్డి, జిల్లా టిడిపి నాయకులు గుర్రం నరేంద్ర, మూడు గ్రామాల నుంచి విచ్చేసిన భక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**వైష్ణవ ఆలయాల్లో....**

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి పట్టణం, రైల్వే స్టేషన్ రోడ్ లోని "శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో" "ముక్కోటి ఏకాదశి" సందర్భంగా శని వారం తెల్లవారుజామున "ఉత్తర ద్వార దర్శనంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని భక్తులు దర్శించుకుని" ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ మంత్రి వర్యులు, తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ, నియోజకవర్గ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సత్తన పల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎల్లినేడి రామస్వామి, మాజీ వైస్- చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు, ఎల్లినేడి శ్రీని వాస్, పూజల చిన్న వెంకట కోటయ్య పాల్గొన్నారు.

**స్వర్ణ కవచ అలంకరణలో....**

సత్తెనపల్లి పట్టణం, వడ్డవల్లి లోని మార్కెట్ సమీపంలో ఉన్న శ్రీరామాలయ కళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవస్థానము నందు వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులకు స్వామివారు స్వర్ణ కవచ అలంకరణలో దర్శనమిచ్చారు. ఉత్తర ద్వార దర్శనంలో అత్యధిక భక్తులు స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కాగా 5రాంతర్ల సెంటర్లో ఉన్న శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో కూడా వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని భక్తులు వైభవంగా జరుపుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ వారు భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

**కారంపూడిల్లో....**

కారంపూడి,మేజర్‌న్యూస్: పల్నాడు జిల్లా కారంపూడి పట్టణమునందు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో ఈరోజు తెల్లవారుజామున ఉదయం నాలుగు గంటల నుండి ఉత్తర ద్వార వాకిలి గుండా భక్త మహాశయులందరూ పాల్గొని శ్రీ శ్రీదేవి శ్రీ భూదేవి సమేత చెన్నకేశవ స్వామి వారు శ్రీ నరసింహస్వామి కొనతం దర్శించి ప్రధాన అర్చకులు కొమండూరు సత్యనారాయణ చారులు శంకు లో అందరికీ తీర్థం అందించి పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది వచ్చిన భక్తులందరికీ పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవ అయ్యగారు ,దేవస్థాన చైర్మన్ చలా వీర్ల వరప్రసాదరావు మరియు పాలకవర్గం దేవస్థాన ఈవో కృష్ణంరాజు మరియు సిబ్బంది పాల్గొని అందరికీ తీర్థప్రసాదాలు అందించడం జరిగినది.

**ముక్కోటి ఏకాదశి వేడుకలు మక్కెన దంపతులు.**

వినుకొండ, మేజర్‌న్యూస్: పట్టణం లోని తిమ్మాయిపాలెం రోడ్డులో గల"శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి"రంగనాయక స్వామి"లి ఆలయం నందు "ముక్కోటి ఏకాదశి" పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్న వైస్సార్ సీపీ నాయకులు వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు దంపతులు.



# వినుకొండలో వైసీపీకి భారీ షాక్

## 150 కుంబాలకు పైగా వైసీపీని వీడి టీడీపీలో చేరిక

వినుకొండ, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. వినుకొండ మండలం కొప్పుకొండ గ్రామంలో మాజీ సర్పంచ్ పసుపులేటి నరసింహారావు ఆధ్వర్యంలో కొప్పుకొండ, గణేశుని పాలెం, నీలగంగవరం, రామలింగాపురం గ్రామాల నుంచి సుమారు 150 కుటుంబాలకు పైగా వైసీపీని వీడి పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సమక్షంలో టిడిపిలో చేరారు. నిలగంగవరం అధికార వైసిపి ఎంపీటీసీ శాలిబాయ్, నీల గంగవరం మాజీ సర్పంచ్ మద్దసాని నాసరయ్య, కొప్పుకొండ మాజీ సర్పంచ్ పసుపులేటి నరసింహారావు తో సహా 150 కుటుంబాలు వైసీపీకి గుడ్ బై చెప్పి టిడిపిలో చేరారు. పార్టీలో చేరిన వారి అందరిని జీవి ఆంజనేయులు టిడిపి కండువాలు కప్పి సాదరంగా పార్టీలో ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పసుపులేటి రామరావు, మూడవత్తు శామ్యూల్ నాయక్,పసుపులేటి రాంబాబు,బోయిన పెద్ద ఏడుకొండలు,బోయిన గోవిందయ్య ,పంది ఆంజనేయులు, కోలా బుజ్జయ్య,నూలీ నసరయ్య,అడ్డ గిరి నాగయ్య, అడ్డగిరి నాగేశ్వర రావు,గుద్దేటి వెంకట రామయ్య ,కోలా జగదీష్,బ్రహ్మయ్య ,మద్దసాని నసరయ్య మాజీ సర్పంచ్ ,గుద్దే టి శ్రీనివాస రావు ,నులి శ్రీకాంత్ ,నులి నవీన్ , నులి సత్యనారాయణ ,కారుపల్లి వెంకయ్య, కోలా చిన్న వెంకటేశ్వర్లు ,రాచామల్లా అంజయ్య, రాచామల్లా గోవింధు ,కోలా శ్రీను ,తుమ్మల చిరంజీవి ,మంద సల్మాన్,



రాచామల్లా ఆంజనేయులు, గుడిబోయిన చెంచయ్య, ఏనుముల చిన్న యోహాన్ మరియు 120 కుటుంబాలకు పైగా టిడిపి చేరారు. జీవి ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని, అన్ని వర్గాలను జగన్ రెడ్డి నమ్మించి మోసం చేశారని విమర్శించారు. జగన్ రెడ్డి సైకో పాలనకు చరమగీతం పాడేందుకు జనసేన-టిడిపి సంయుక్తంగా సిద్ధమైందని, రానున్న ఎన్నికల్లో అరాచక వైసిపి పాలనకు తగిన బుద్ధి చెప్పి ఇంటికి పంపేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఎన్నికల హామీలను మరచి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి లక్షల కోట్లు దోచుకున్న జగన్ రెడ్డి అవినీతి అక్రమాలను రాష్ట్ర ప్రజలు గుర్తించి గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. టిడిపి జనసేన కలయికతో ఓటమి భయంతో వైసిపి అరాచకాలు సృష్టిస్తుందన్నారు. వైసిపి ఎన్ని దౌర్జన్యాలు దుర్మార్గాలు అక్రమ కేసులు బనాయించిన టిడిపి జనసేన శ్రేణులు సమర్థవంతంగా ఎదుర్కొని సామాన్య ప్రజలకు అండగా నిలుస్తుంది అన్నారు. ఓటమి భయంతో వినుకొండ ఎమ్మెల్యే బోల్లా బ్రహ్మనాయుడు ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో ప్రజల మధ్య చిచ్చు పెట్టి కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. జనసేన టిడిపి శ్రేణులను ఎదుర్కొనే దమ్ము లేక పచ్చని పంట పొలాలపై వారి సైకో ఇజాన్ని చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పక్కనే ఉన్న నడిగడ్డ గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షుని సోదరి పొలంలో వేసిన మిరప పంటను నరికివేసి నష్టపరిచిన వైసిపి దుండగులు పొలంలో పార్టీ జెండాలు పాతి వెళ్లడం పిరికిపంద చర్య అన్నారు. ఇలా నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తన అనుచరులతో కవింపు చర్యలకు పాల్పడటం దుర్మార్గం అన్నారు. వైసిపి దౌర్జన్యాలకు, ఇటువంటి కవ్వింపు చర్యలకు భయపడేది లేదని టిడిపి జనసేన శ్రేణులకు తాను అండగా నిలుస్తానని తెలిపారు. టిడిపి జనసేన సంయుక్తంగా గెలుపు కోసం కృషిచేసిన ప్రతి కార్యకర్త, నాయకులను గుర్తించి ప్రత్యేక స్థానం కల్పించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అరాచక సైకో పాలన అంతమై త్వరలో టిడిపి జనసేన సంయుక్తం తో అధికారంలోకి వస్తున్నామని గెలుపు కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి సముచితస్థానం కల్పించడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. ప్రతి గ్రామంలో జనసేన టిడిపి శ్రేణులు ఐకమత్యంతో కలిసి దుష్ట వైసిపిని తరిమికొట్టేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల నాయకులు మాదినేని ఆంజనేయులు,ముత్తినేని ఏడుకొండలు, మద్దూకూరి రామ బ్రహ్మం,ఆకుమల్ల కశిం, కానాల వెంకటేశ్వర రెడ్డి,బోడిపూడి గోవిందరాజులు,మక్కెన కొండలు,వీరగంధం ఆనంద్,వజ్రాల క్రిష్ణ రెడ్డి,మదాల కృష్ణ,కొండపల్లి బ్రహ్మయ్య,ముత్తినేని యశోదరావు,చల్ల ప్రసాద్ ,ఎర్రంరెడ్డి అంజి రెడ్డి,కర్నాటి వెంకట రెడ్డి,పాలడుగు వెంకటేశ్వర్లు,మేడ వెంకట అశోక్, కొప్పుకొండ గ్రామ పార్టీ ప్రెసిడెంట్ అడ్డగిరి పాలయలమంద,మరియు కొప్పుకొండ, నీళగంగవరం గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారత మాజీ ప్రధాని పీ.వీ.నరసింహారావు కు ఘన నివాళి



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: భారత మాజీ ప్రధాని, బహుభాషాకోవిదుడు, ఆర్థికసంస్కరణల రూపశిల్పి, పీ.వి.నరసింహారావుకి "బ్రాహ్మణ ఐక్యవేదిక సత్తెనపల్లి డివిజన్" ఘననివాళు లర్పించింది. ఈసందర్భంగా ప్రముఖ సాహితీవేత్త మంచి కంటి.వేంకటేశ్వరరావు మా ట్లాడుతూ... మాజీ ప్రధాని పీవీ పధ్నాలుగు భాషలలో పండితులేగాక బహుగ్రంథకర్త అని, ఈనాడు అందిపుచ్చుకుంటున్న ఆర్థికప్రయోజనాలు వారి ఆర్థిక సంస్కరణలఫలితాలే నని,వారొక తెలుగుతేజమని గుర్తుచేసుకున్నారు. అలాగే ఐక్యవేదిక అధ్యక్షుడు పెద్దింటి. ఫణికృష్ణ మాట్లాడుతూ... పీవీ విగ్రహా విష్కరణ సత్తెనపల్లి లో త్వరలో జరుగబోతుందని ఈకార్యక్రమం సత్తెనపల్లి లో పీ.వీ.కీర్తికిరీవి,గానిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కొండకావూరి. మార్కండే యశ్వరశర్మ, బెల్లంకొండ. నరసింహారావు, కోనంకి.మారుతి, సూరేపల్లి.రాజశేఖర్, గుడిపూ డి.తులసీ కృష్ణభట్టర్, కప్పగంతుల కాశీవిశ్వనాధ్, గోపాలుని. సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# గీత జయంతి



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలోని భగవద్గీత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం గీత జయంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ గుడిపల్లి నాగభూషణం మాట్లాడుతూ భగవత్ గీత పారాయణం చేయటం ద్వారా వ్యక్తిత్వ వికాసం వృద్ధి చెందుతుందన్నారు. ప్రతి విద్యార్థి 40 శ్లోకాలు తప్పక కంఠత చేయాలన్నారు. ప్రతి పాఠశాలకు పుస్తకాలు అందజేస్తామన్నారు. ఈ అవకాసం విద్యార్థులు వినియోగిం చుకోవాలన్నారు. ముందుగా అందరికీ గీతా జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉత్తర ద్వారంలో శ్రీ లక్ష్మి నృసింహస్వామి వారిని దర్శించుకున్న రాజేష్‌నాయుడు



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మల్లెల రాజేష్‌నాయుడు శనివారం శ్రీ భూనీల రాజ్యలక్ష్మి సమేత నృసింహస్వామి వారిని ఉత్తర ద్వారంలో దర్శనం చేసుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఈవో సాయిబాబు రాజేష్ నాయుడుకి స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు పెద్దింటి భావన్నారాయణాచార్యులు ప్రత్యేక పూజలు చేసి రాజేష్‌నాయుడుకి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో 25వ వార్డు కౌన్సిలర్ తోట సురేష్ నాగలక్ష్మి, దేవాలయ ధర్మకర్థల మండలి సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ పద్మావతి గోదాదేవి సమేత కల్యాణ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న రాజేష్ నాయుడు



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్:

ముక్కోటి ఏకాదశి సందర్భంగా పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం ఆవరణలో వేంచేసియున్న శ్రీ పద్మావతి గోదాదేవి సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామి వారిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మల్లెల రాజేష్ నాయుడు ఉత్తర ద్వారంలో దర్శించుకున్నారు. కళ్యాణ మందిర సంఘం దేవాలయ కమిటీ సభ్యులు పొట్టి శ్రీరాములు, పెన్నా సాంబశివరావు, చిలకా రామలింగేశ్వరరావు తదితరులు రాజేష్ నాయుడుకి స్వాగతం పలికారు.

ఆలయ అర్చకులు రామకృష్ణ ప్రత్యేకపూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# మండలాల అభివృద్ధి వైసీపీ కె సాధ్యం







ఈపూరు మేజర్ న్యూస్: అభివృద్ధి అంటే వైయస్ఆర్ సీపీకే సాధ్యమని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలం లోని కొండ్రముట్ల గ్రామం నందు నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనం, వైయస్సార్ హెల్త్ సెంటర్‌తో పాటు బహుళప్రయోజన సౌకర్య గోదాము శనివారం ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ వైఎస్ఆర్ ప్రభుత్వం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగాయని, అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాల రూపంలో లబ్ధిని చేకూర్చుతూ, సంక్షేమం తో పాటుగా ప్రతి గ్రామంలోనూ గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైయస్సార్ హెల్త్ సెంటర్ లను నిర్మించి ప్రజల వద్దకే పాలనను తీసుకొచ్చిన ఘనత మా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికే చెందుతుంది అన్నారు.

అలాగే ఈ గ్రామంలో కూడా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని గుర్తుచేశారు. ఈకార్యక్రమంలో వారితో పాటు నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే చట్టలపై అవగాహన ఉండాలి

### లీగల్ మెట్రాలజీ డిప్యూటీ కంట్రోలర్ టి.షాలెంరాజు



నరసరావుపేట, మేజర్‌న్యూస్: విద్యార్థి దశమించే చట్టాలపై అవగాహన ఉండాలని లీగల్ మెట్రాలజీ డిప్యూటీ కంట్రోలర్ టి.షాలెం రాజు అన్నారు. శనివారం నరసరావుపేట కృష్ణవేణి జూనియర్ కాలేజిలో లీగల్ మెట్రాలజీ వారి ఆధ్వర్యంలో వినియోగదారుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లీగల్ మెట్రాలజీ డిప్యూటీ కంట్రోలర్ టి. షాలెం రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుండే వినియోగదారుల రక్షణ చట్టం పై అవగాహన కలిగి వుండాలని, కొనేటప్పుడు తూనికలు, కొలతల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, వ్యాపారస్తులు కొంత మంది తప్పుడు తూకం రాళ్లతో మనల్ని మోసం చేస్తూ వుంటారని, తూకం రాళ్ల వెనుక భాగాన లీగల్ మెట్రాలజీ విభాగం వారి ముద్ర వున్నది లేనిది చూసుకోవాలని, సదరు ముద్ర 2 సంవత్సరాలకు ఒకసారి ముద్రిస్తామని డెమో ద్వారా తెలియజేశారు. వ్యాపారులు తూనికలు కొలతల లో మోసం చేసినట్లు గమనించినట్లైతే తమ శాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తే తప్పక చర్యలు తీసుకుంటామని, అలాగే టోల్ ఫ్రీ నెంబర్ 1915 కు కూడా ఫిర్యాదు చేయవచ్చు అని, అంతే కాకుండా అట్టి వ్యాపారస్తులపై వినియోగదారుల కమీషన్‌లో కేసు ఫైల్ చేసి నష్టపరిహారం పొందవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ ఎన్.అల్లురయ్య, ఇన్స్పెక్టర్ డి.శివశంకర్, ఏంజెల్ ఫ్రైడ్ కంజ్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు, పల్నాడు జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు పిల్లి యజ్ఞ నారాయణ, జాయింట్ సెక్రటరీ, నరసరావుపేట మండల విజిలెన్స్ కమిటీ సభ్యులు షేక్ షాముల్ల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



గురజాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని చల్లగుండ్ల గార్డెన్స్ ఆవరణలో చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్ట్ శంకర కంటి ఆసుపత్రి వారి సంయుక్త అధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శిబిరం నందు గత నెల 19 వ తేదీన గురజాలలో జరిగిన కంటి శుక్లముల వైద్య శిబిరం నందు ఎంపిక చేసి శస్త్ర చికిత్సలు నిర్వహించిన వృద్ధులకు తిరిగి పరీక్షలు నిర్వహించి వారికి అవసరం అయిన కళ్లజోళ్లు మరియు సలహాలు ఉచితంగా ఇవ్వటం జరిగింది.

ఈ శిబిరంలో డా.చల్లగుండ్ల శ్రీనివాస్, డా.రుతూజ, శంకర కంటి ఆసుపత్రి సిబ్బంది, స్థానిక యువకులు పాల్గొన్నారు.

## పేద ప్రజలను మోసం చేస్తున్న జగన్ ప్రభుత్వం : కొమ్మాలపాటి



పెద్దకూరపాడు మేజర్‌న్యూస్: పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ గుంటూరులోని తన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో శనివారం మాట్లాడుతూ వైకాపా శాసన సభ్యులు, నాయకులు జనం డబ్బులు ఇస్తే చాలు మా వెనుక వస్తారు అనే అపోహలో వున్నారని వైకాపా నాయకుల వైఖరిని దుయ్యబట్టారు. సెమి క్రిస్మస్ పేరుతో చర్చిల వద్ద ఏసుప్రభు జన్మదిన వేడుకలు జరపకుండా... వైకాపా నాయకులు జగన్ పుట్టిన రోజు చేస్తున్నారు అది ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రజలను ఏ విధంగా మోసం చేస్తున్నారో అదే విధంగా దేవున్ని కుడా మోసం చేయటానికి శంకరావు సిద్ధ పడ్డారని ఆరోపించారు. ఈ 4, 5 సంత్స రాలలో ఇసుకలో అక్రమంగా సంపాదించిన సంపదతో ప్రతి ఒక్క చర్చి వద్ద సెమి క్రిస్మస్ వేడుకలు జరుపుతామని మోసపూరితమైన మాటలు చెప్పి జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు జరపటం ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు చేయటం యస్సీ సామాజక వర్గానికి చెందిన వారిని మోసం చేయటం కాదా అని కోమ్మాలపాటి నిలదీశారు. అంగ న్వాడిలకు న్యాయ పరమైనటువంటి సమస్యలను పరిష్కరించకుండా జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ హయంలో అంగ న్వాడిల కష్టాన్ని, సేవను గుర్తించి 4200 వేతనం పొందుతున్న అంగన్వాడిలకు 6300 పెంచి మొత్తం 10500 చేసారని గుర్తు చేశారు. వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత అంగన్వాడిలకు కష్టాలు మొదలయ్యాయని పెరిగిన ఖర్చులకు అనుగుణంగా వారి జీతాలు పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ మోహన్ రెడ్డి ప్రతి పక్షంలో వున్నప్పుడు అంగన్వాడిలకు మాయ మాటలు చెప్పి వారి ఓట్లను దండుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత వారి యెక్క డిమాండ్స్‌ను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. వైకాపాతీలతో ప్రజలు విసిగి వేసారి పోయారని రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వలివేటి ధర్మారావు ,పెనుముచ్చు రామకృష్ణ ,మద్దిరాల గంగాధర్, సరిపూడి నాగేశ్వరరావు,కొండవీటి శ్రీనివాసరావు,ఏపూరి లక్ష్మి నారాయణ ,గడ్డిపర్తి సముద్ర తదితరులు పాల్గొన్నారు.

## సౌదీ అరేబియా ఖార్జురాల దిగుమతి




చిలకలూరిపేట, మేజర్ న్యూస్: పట్టణంలోని హుడా సొసైటీ ఆధ్వర్యంలో శనివారం సౌదీ అరేబియా నుండి వచ్చిన కర్జురాల దిగుమతి జరిగింది. వైసిపి పట్టణ అధ్యక్షుడు పాఠన్ తలహాఖాన్ ఈ ఖార్జురాలను దిగుమతి చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు వీటిని రాష్ట్ర మంతటా పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. తొలుత అనస్ ఖాన్ ప్రార్ధన చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



వినుకొండ ,మేజర్‌న్యూస్: ఏసుక్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు కోరారు. వినుకొండ పట్టణం శివారులోని గెస్ట్ హౌస్ వద్ద జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జీ.వి ఆంజనేయులు మాట్లాడుతూ మానవాళికి శాంతి మార్గాన్ని చూపిన దైవదూత ఏసుక్రీస్తు అని ఆయన చూపిన మార్గాన్ని అందరూ అనుసరించాలని అన్నారు. ఈనెల 25వ తేదీ జరిగే క్రిస్మస్ వేడుకలు క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జీవి ఆంజనేయులు మాట్లాడుతూ బైబిల్ పట్టుకొని తన కొడుకుని గెలిపించండి అని ప్రచారం చేసి ఓట్లు వేయించిన తల్లికి అన్నం పెట్టకుండా జగన్ రెడ్డి ఇంటి నుండి తరిమి వేశాడని, జగనన్న వదిలిన బాణాన్ని అంటూ ప్రచారం చేసి అన్న గెలుపుకు కృషిచేసిన చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వకుండా రోడ్డున పడేసిన దుర్మార్గుడు జగన్ రెడ్డిని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు పల్ల మీసాల దాసయ్య, దాసరి కోటేశ్వరరావు, పాలపోగు బాల గురవయ్య,మాజి జడ్పిటిసి రవి, జుంజు యోహాను, కట్టెంపూడి బర్నా, మీసాల ప్రసాదు, జరపాల గోవింద నాయక్, కొమ్మ తోటి పౌలు, గర్నెపూడి ఈశ్వరయ్య, ప్రసాదు, పఠాన్ అయుబు ఖాన్, రాంబాబు, వీరదాసు అప్పయ్య, సౌదాకర్ జానీ ,భాష గోరంట్ల హనుమంతరావు,తదితరులు పాల్గొన్నారు.

**గీతమ్స్ లో....**

వినుకొండ మేజర్ న్యూస్ : పట్టణం లోని నరసరావుపేట రోడ్డులో గల గీతమ్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గీతమ్స్ విద్యా సంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి హాజరయ్యారు. వేడుకల్లో పాల్గొన్న మాలపాటి కోటిరెడ్డి మాట్లాడుతూ ముందుగా చిన్నారులకు ఉపాధ్యాయినీ,



ఉపాధ్యాయులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి పంచిపెట్టారు. దేవుని గురించి సందేశం ఇచ్చారు. దేవుని విషయంలో మనందరికీ కూడా తెలిసిన ఒక్కటే ఒక్క విషయం మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ చూపించడమన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు జీసస్, మేరీ మాత, శాంతా క్లాస్, గొర్రెల కాపరి వంటి వివిధ వేషధారణలతో చూపరులను అలరించారు. చివరిగా ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సుభా విక్టోరియా మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న బొల్లా

వినుకొండ పట్టణంలోని కారంపూడి రోడ్ లో గల బ్రహ్మనాయుడు కళ్యాణ మండపం నందు నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యఅతిథిగా హాజరైన వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ, ముందుగా క్రైస్తవ సోదర సోదరీమనులందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, కరుణ, దయ గలిగిన ఏసుక్రీస్తు ప్రభు భూమిమీదకు వచ్చిన పవిత్రమైన రోజును క్రిస్మస్ పండుగా జరుపుకుంటామని అన్నారు. ఆ ప్రభు యెక్క చల్లని దీవెనలు మనందరిపై ఎల్లప్పుడూ మెండుగా ఉండేవిధంగా చూడాలని ఆ ఏసు క్రీస్తు ప్రభువు ను కోరుకుంటున్నానని తెలిపారు.అనంతరం కేక్ కట్ చేసి సెమీ క్రిస్మస్ సంబరాలు జరుపుకుని, సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న దైవ జనులైన పాస్టర్ లకు దుస్తులు పంపిణీ చేసిన బొల్లా బ్రహ్మనాయుడు .

జెపిఇఎఫ్ చర్చిలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

మాచర్ల మేజర్ న్యూస్:పట్టణంలోని శ్రీశైలంరోడ్లో ఉన్న జీసస్ ప్రామిసెస్ ఇవాంజిలికల్ ఫెలోషిప్(జెపిఇఎఫ్) చర్చిలో పాస్టర్ పొట్టిపోగు మరిదాస్ అధ్యక్షతన సెమీ



క్రిస్మస్ వేడుకలు గురువారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా క్రీస్తు పుట్టుక, క్రిస్మస్ ప్రాముఖ్యతను గూర్చి ముఖ్యఅతిథి డొక్కా రవికుమార్ వివరించారు. అనంతరం క్రిస్మస్ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. క్రిస్మస్ సందేశాన్ని గూర్చి ప్రదర్శించిన నాటికలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వచ్చిన విశ్వాసులకు భారీ ప్రేమ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బుట్టి పూర్ణచంద్ర కుమార్,సంఘ పెద్దలు మాచర్ల పెద్ద యేసోబు,గోగుల పాల్రాజ్,కడియం పాపయ్య,ఆలేటి ఎలీషా,కడియం వెంకట్రావ్, కడియం పిచ్చయ్య, కడియం పున్నయ్య,కొమ్ము నాగేశ్వరరావు, కొమ్ము ఏసోబు, కడియం నాగయ్య, కొమ్ము యేసయ్య, కొమ్ము మోషే, కొమ్ము చిన్న కాటయ్య,కొమ్ము చిన్న ఎంకులు, కడియం రవి తదితరులు పాల్గొన్నారు.

**మాచర్లలో....**

ఏసుక్రీస్తు బోధించిన సన్మార్గం లో ప్రతి ఒక్కరూ నడవాలని మాచర్ల నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి జూలకంటి బ్రహ్మో రెడ్డి అన్నారు.శనివారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఆంజనేయ ఫంక్షన్ హాల్ నందు జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలలో బ్రహ్మో రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జన సేన సమన్వయ కర్త బుశా రామాంజనేయులు,టీడీపీ నాయకులు పంగులూరు అంజయ్య,జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్,మాజీ ఉప ఎంపీపీ పంగులూరు పుల్లయ్య,మాజీ పార్టీ అధ్యక్షులు చప్పిడి రాము,బోల్నేది శ్రీనివాసరావు,జన సేన పార్టీ అధ్యక్షులు కేసాను పల్లి కృష్ణ బాబు,పట్టణ అధ్యక్షులు కటికాల బాలకృష్ణ,తండా మస్తాన్ జాని ,తుపాకుల రత్తయ్య,ఎస్సీ సెల్ నాయకులు కాల్వ పేరయ్య,కోట రాంబాబు,గడిపూడి పున్నయ్య, పాలే పోగు ముత్తయ్య,తాళ్లపోగు చంటి



,ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

**మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో**

పెదకూరపాడు మేజర్ న్యూస్: అమరావతి మండలం చావపాడు గ్రామంలో మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కేక్ కట్ చేసి 60 మంది విద్యార్థులకు పుస్తకములు మరియు పెన్నులు పెన్సిల్స్ షార్నర్ సర్లు పంపిణీ చేశారు. అదేవిధంగా క్రోసూరు మండలం ఊటుకూరు గ్రామంలో సెమీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించాము అనంతరం కేక్ కట్ చేసి 75 మంది వృద్ధులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ లీగల్ సెల్ ఇంచార్జ్ హరిబాబు మరియు ఫౌండేషన్ సభ్యులు కృష్ణారావు, కుంచనపల్లి కిరణ్ కొండవీటి ప్రసాదు వేగుంట రాణి పాల్గొన్నారు.

**జనసేన ఆధ్వర్యంలో....**

నాదెండ్ల మేజర్ న్యూస్.జనసేనపార్టీ ఆధ్వర్యంలో గణపవరం గ్రామములోని మండలనేని ఫంక్షన్ హాల్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసెమీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి ప్రతి పాటి పుల్లారావు జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, స్థానిక సమన్వయకర్త రాజా రమేష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇరు పార్టీల నాయకులు మాట్లాడుతూ రానున్న జనసేన టీడీపీ ప్రభుత్వములో నియోజకవర్గంలోని క్రైస్తవుల అభివృద్ధి కి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ సెమీ క్రిస్మస్ వేడుకల్లో నియోజకవర్గంలోని పార్టీల నాయకులు, కార్య కర్తలు, క్రైస్తవ సోదరులు, పాస్టర్లు, మహిళలు అందరూ పాల్గొని సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాస్టర్లని శాలువాలతో సత్కరించారు.

**క్రైస్తవ మహిళలకు చీరల పంపిణీ చేయనున్న జ్ఞానేశ్వర ఫౌండేషన్**

నాదెండ్ల, మేజర్‌న్యూస్: క్రిస్మస్ పండుగ సందర్భంగా నాదెండ్ల మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన క్రైస్తవ కుటుంబాలలో ఉన్న మహిళలకు చీరల పంపిణీ జరుగుతుందని జ్ఞానేశ్వర్ ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా, సభ్యులు మండల వైఎస్సార్సీపీ మాజీ అధ్యక్షులు గొంటు శ్రీనివాస రెడ్డి శనివారం తెలిపారు. ప్రస్తుతం చీరల పంపిణీ కార్యక్రమం చిలకలూరిపేట పట్టణంలో జరుగుతుందని, ఆదివారం నాడు నాదెండ్ల, ఎడ్లపాడు, చిలకలూరిపేట రూరల్ మండలాల్లో చేపడతామని ఆయన వివరించారు. ఆదివారం సాయంత్రానికి నియోజ కవర్గంలో చీరల పంపిణీ కార్యక్రమం పూర్తి చేస్తామని శ్రీనివాస రెడ్డి తెలిపారు.







## ఆర్యవైశ్య ప్రముఖులతో రాజేష్ నాయుడు కాఫీ బ్రేక్



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జి మల్లెల రాజేష్ నాయుడు శనివారం ఉదయం పట్టణంలోని మెయిన్ బజార్లో ఉన్న శ్రీ సీతారామస్వామి దేవాలయం వద్ద ఆర్యవైశ్య ప్రముఖులతో కాఫీ బ్రేక్ లో పాల్గొని పిచ్చాపాటి మాట్లాడారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా సీతారామస్వామి వారిని దర్శించుకున్న అనంతరం రాజేష్ నాయుడు మెయిన్ బజార్లో కొద్ది సేపు ఆగి స్థానిక పెద్దలు గట్టా జయకృష్ణ , పోతు గంటి లక్ష్మణ , మూర్తి , ఆలపాటి వెంకట్రావు , పెన్నా సాంబశివరావు , గ్రంధి సాంబశివరావు, బచ్చు శ్రీనివాసరావు , ఎస్ఎస్ వాసు, కెవిఎస్ కృష్ణుడు తదితర ఆర్యవైశ్య ప్రముఖులతో మాట్లాడారు.

## మీరాఖాన్ మృతికి సంతాపం

నాదెండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని గణపవరం 5వ వార్డు ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ మీరా ఖాన్ శనివారం స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు శనివారం మీరా ఖాన్ గారి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కెల్లంపల్లి సుందరావు, మునిసిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు తులం సుధాకర్, ఆదంవలి, గాలి బుచ్చయ్య రహంతుల్లా, రాచమంటి చింతారావు, బేరింగ్ మౌలాలి, గుంజి వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ఆదుకుంటాం : బొచ్చు హనుమంతరావు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: మిచాంగ్ తుఫాను వల్ల నష్టపోయిన రైతులను ఆదుకుంటామని బలుసుపాడు ఎత్తు పోతుల పథకం చైర్మన్ మాజీ సర్పంచి బచ్చు హనుమంతరావు అన్నారు. మండల పరిధిలోని బలుసుపాడు ఖమ్మంపాడు పరస గ్రామాలకు చెందిన 100 ఎకరాల రైతులు కు మిచాంగ్ తుఫాను నష్టపోయిన రైతులకు సబ్సిడీ పై శనగ విత్తనాలు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు .ఈ ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు 80 శాతం సబ్సిడీపై వ్యవసాయ శాఖ ద్వారా సెనగ విత్తనాలను అందిస్తున్నామన్నారు. బలుసుపాడు ఎంపీటీసీ రాయవరపు ఉమామహేశ్వర మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు నంబూరి శంకర్రావు కృషి తోటి నష్టపోయిన రైతులకు సబ్సిడీ ద్వారా శనగ విత్తనాలను అందిస్తున్నామని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి శాంతి మాట్లాడుతూ నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సబ్సిడీపై శనగ విత్తనాలు అందిస్తుంది అని ఈ అవకాశాన్ని మండలంలోని రైతులు వినియోగించుకుని లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా వైకుంఠ, ముక్కోటి ఏకాదశి వేడుకలు

మేజర్ న్యూస్, విజయపురిసౌత్: వైకుంఠ ముక్కోటి ఏకాదశి అలాగే ఈరోజు గీత జయంతి కూడా ఒక విశేషం వేడుకలు శనివారం విజయపురిసౌత్ లో ఘనంగా నిర్వహించారు.సీతారామలయం,శ్రీ కృష్ణుని దేవాలయం తో పాటు పలు ఆలయాల్లో ఉదయం నుంచే భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అర్చకులు గుడిపూడి బ్రహ్మాచార్యులు, రోహిత్ పాండే ఆధ్వర్యంలో స్వామి వారికి పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.సహకరించిన దాతలు ఏపీ జెన్కో రోడ్ ఏ డి ఈ రమణారావు మోహన్ బాబు సహకరించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



APPSC, TSPSC Group Exams Special

# భారతీయ సమాజం

❍ వివాహం ఒక సామాజిక వ్యవస్థ.
**ఇహలోకంలోనూ, పరలోకంలోనూ సుఖప్రాప్తికి వివాహం అవసరం – మనుధర్మం.**

❍ మతాచారాలు, సాంప్రదాయాలు, చట్టం గుర్తించిన రీతిలో ఒకరు గాని అంతకంటే ఎక్కువ మందితో గాని స్త్రీ పురుషులు కొన్ని హక్కులకి, బాధ్యతలకి లోబడి ఏర్పరచుకొనే సంగమమే వివాహం.

❍ వివాహం అనేది అతి ప్రధానమైన సామాజిక సంస్థ.

❍ వివాహం చేసుకొని సంతానం పొందిన వారే పూర్ణులు.

❍ పురుషార్థాలు సాధించుటకు భార్య అవసరం. పురుషార్థాలు అనగా ధర్మ, అర్థ, కామ, మోక్షాలు

**వివాహ లక్షణాలు :**

1. నియమావళి
2. జీవిత భాగస్వామి ఎంపిక
3. ఆర్థిక వ్యవహారాలు
4. ఆచారాలు
5. నిర్దిష్ట నియమాలు
6. నివాసం
7. అధికారం
8. స్థిరత్వం

1. **నియమావళి :** వివాహం ఎందుకు, ఆశయాలు ఏంటి అని తెలుపుతుంది.

2. **నిర్దిష్ట నియమాలు :** ఎవరిని వివాహం చేసుకోవాలి, చేసుకునే హక్కు కలదు అనే విషయాలను తెలుపును.
ఉదా. : అన్నా చెల్లెళ్ళు, తండ్రి కూతుళ్ళ వివాహం నిషేధం.

3. **నివాసం :** వివాహ జంట ఎక్కడ నివసించాలి అనేది ముఖ్యం. ఉదా.: పత్ని స్థానిక, పతిస్థానిక......

4. **అధికారం :** వివాహ జంటలో ఎవరికి అధికారం ఉండాలి అనేది కూడా ముఖ్యం.
ఉదా. : పితృమూలక, మాతృమూలక

5. **ఆచారాలు :** ఒక్కో మతానికి/సమూహానికి ఒక్కో రకమైన ఆచారాలు ఉంటాయి.
ఉదా.: సంస్కృతిక కార్యక్రమాలు, రంగులు పూసుకోవడం, బంతి ఆట

6. **స్థిరత్వం :** నాగరిక సమాజాల్లో వివాహం ధృడంగా ఉంటుంది. విడాకులు తక్కువ. అనాగరిక సమాజంలో విడాకులు ఎక్కువ (అవగాహనా లోపం).

7. **ఆర్థిక వ్యవహారాలు :** ఇది ప్రస్తుతం ప్రధానమైన లక్షణం

❍ గతంలో కన్యాశుల్కం, ప్రస్తుతం వరకట్నం, బహుమతి ప్రధానం, కుండమార్పిడి పద్ధతులు అమలులో ఉన్నాయి.

❍ వధువు తన పుట్టింటి నుండి అత్తింటికి తీసుకెళ్ళే వస్తుపర, ద్రవ్యపర అంశాన్ని స్త్రీధని అంటారు.

❍ హిందూ వారసత్వ చట్టం – 1956 ప్రకారము స్త్రీధనం పై సంపూర్ణమైన హక్కు ఆ స్త్రీకే ఉంటుంది.
ఉదా.: జార్ఖండ్, ఒరాన్–బట్టలు. హెూళి.........–ఆవులు, అవామీనాగ–వరి, గుజరాత్–సాంచ్, గోవా–డెనిమ్, ....... – సింధూరధని.

8. **జీవిత భాగస్వామి ఎన్నిక :**

❍ భాగస్వామిని ఎన్నుకొనే విధానం ఒక్కో సమూహానికి ఒక్కో నియమావళి ఉంది.
ఎంత వయసు ఉండాలి.
శరీరక పరిస్థితులు ఎలా ఉండాలి మొదలైనవి.

❍ మను ప్రకారం 30 సం.ల పురుషుడు 12 సం.లు 24 సం.ల పురుషుడు 8 సం.లు.

❍ వాత్స్యాయనుని ప్రకారం ఇద్దరి మధ్య 3 సం.ల తేడా ఉండాలి.

❍ మను ప్రకారం ఈ క్రింది వారినుండి వధువును స్వీకరించరాదు.
1. శరీరంపై దళసరి రోమాలు గల వ్యక్తులు
2. మగ సంతానం లేని కుటుంబం
3. అనారోగ్య పరిస్థితులు గల కుటుంబం
4. సామాజిక ధర్మాలు తెలియని కుటుంబం

**హిందూ వివాహాలు-రకాలు-పద్ధతులు :**

1. **బ్రహ్మ వివాహం :** కన్యాదానంచేయాలి.
తండ్రి తనకుమార్తెని శాస్త్రం ప్రకారం వరుడికి ఇచ్చి వివాహం చేయడం.

2. **దైవ వివాహం :** యజ్ఞం, కర్మకాండ జరిగే సమయంలో తండ్రి తన కూతురిని పూజారికి ఇచ్చి వివాహం చేయడం.

3. **ఆర్య వివాహం :** వరుని దగ్గర నుండి ఒక ఆవు, ఒక ఎద్దుని స్వీకరించి ధర్మబద్ధంగా పెళ్ళికుమార్తె తండ్రి వధువుని దానం చేయడం.
ఆవు, ఎద్దుని ఇవ్వడం కృతజ్ఞతాభావం మాత్రమే.

4. **ప్రజాపాత్య వివాహం :** ఎటువంటి ఆర్థిక లావాదేవీలు లేకుండా జరిగే వివాహం.

5. **గాంధర్వ వివాహం :** పెండ్లికుమారుడు, కూతురు పరస్పరం ప్రేమించుకొని ఒకరినొకరు అవగాహన చేసుకొని అంగీకారంతో పాణిగ్రహణం చేసుకోవటం.

6. **అసుర వివాహం :** మనుప్రకారం ధనాశతో కుమార్తెలని తండ్రి పెళ్ళికొడుకు వద్దనుండి కొంత డబ్బు తీసుకొని అమ్మివేయడం.

7. **రాక్షస వివాహం :** పెళ్ళి కుమార్తెని వరుడు బలవంతంగా తీసుకొనివెళ్ళి వివాహం చేసుకోవడం.
ఉదా. : రుక్మిణీ కళ్యాణం, పృధ్వీరాజ్–సంయోజిత వివాహం.

8. **పైశాచిక వివాహం :** వధువు నిద్రిస్తున్నపుడు, మత్తుపదార్థం సేవించినపుడు/మానసికంగా సరిగా లేనపుడు చేసుకునే వివాహం. ఇది పిశాచ తెగల వివాహ పద్ధతి.

**వివాహం రకాలు :**

❍ వ్యక్తుల సంఖ్యని బట్టి వివాహాలని 3 రూపాలుగా వర్ణించాడు– బి. మలినోస్కి
1. ఏకపత్నీ
2. బహుభార్యత్వం
3. బహుభర్తృత్వం

❍ వివాహాలు 2 రకాలు
❍ ఏక వివాహం – బహువివాహం
❍ హిందూ సంప్రదాయంలో ఒక భార్యని మాత్రమే చేసుకోవటం 'ఏకపత్నీవ్రతం'
❍ భార్యని అర్ధాంగి అన్నారు.
❍ భార్య లేనిదే భర్త కర్మకాండకి అర్హుడు కాదు.
❍ హిందూ వివాహ వ్యవస్థలో ఏకవివాహంకి చాలా గౌరవం.
❍ ఒకే వివాహం కుటుంబంలో పిల్లలులో వికాసం ఎక్కువ.

**ఏక వివాహనియమాలు**

❍ 1 స్త్రీ మరియు 1 పురుష్
❍ ఒక జీవిత భాగస్వామినే ఉండాలి.
❍ సమానమైన 'కామ' సంతృప్తిని కల్పిస్తుంది (ఇద్దరికీ)
❍ ఒక వివాహానికి బంధు నియమాలు పాటిస్తారు. అందరూ వస్తారు.
❍ దీనిలో పిల్లల పెంపకం, పద్ధతులు ప్రేమానురాగాలు పెంపొందిస్తాయి.
❍ నోట్ : పాటించే భారతీయ గిరిజన తెగలు – ఖానీ, చెంచు, లఖర్, పూరమ్, డాఫ్లా, అబార్, అంగామి, అవో.

**ఏక వివాహం 2 రకాలు :**

1. **ఏక కాలిక వివాహం :** స్త్రీ పురుషులు ఒక నిర్దిష్టకాలంలో భార్య భర్తలుగా ఉండడం. భార్య మరణిస్తే ఇంకో పెళ్ళి చేసుకుంటారు. హిందూ

2. **జీవితాంతపు ఏక వివాహం :**
భార్య భర్తలు విడిపోయిన, మరణించిన మరొక వివాహం జరగదు.
సనాతన హిందూ సమాజం

2. **బహు వివాహం :**
ఒకరి కన్నా ఎక్కువ మందిని పెళ్ళి చేసుకోవడం ఇది 2 రకాలు 1) బహుభార్యత్వం (2) బహు భర్తృత్వము.

1. **బహు భార్యత్వం :**

❍ మను ప్రకారము భార్య వంధ్య అయినచో 8 సం.లు తరువాత తాను సంతానం పొందడానికి వేరే వారిని పెళ్ళి చేసుకోవచ్చు.

❍ స్త్రీకి పిల్లలు కలిగి చనిపోతే 10 సం.ల తర్వాత చేసుకోవచ్చు.

❍ భార్యకి స్త్రీ సంతానమే ఉంటే 11 సం.ల తర్వాత పురుష సంతానం కోసం చేసుకోవచ్చు.

## వివాహం



❍ పేచీకోరు భార్య అయితే వెంటనే వేరే వివాహం చేసుకోవచ్చు.

❍ ఉదా. : ముస్లీంలలో బహుభార్యత్వం.... వీరిని చూసి హిందువులు

❍ ధనవంతులైన వారు బహుభార్యత్వం
బెంగాల్ లో బహుభార్యత్వం
గోండు, కోండదొర, నాగా, బైగా – ఆచారాలు.

**బహుభార్యత్వం ఆచరించడానికి కారణాలు :**

1. మొదటి భార్య ఇంటి పని అంతా ఒకరే చేయలేనని భావించినపుడు (భార్య వత్తిడితో) – ఆదిమతెగలు
2. స్త్రీ జనాభా ఎక్కువగా ఉంటే
3. మొదటి భార్య గొడ్రాలయితే
4. వ్యవసాయం ముఖ్యవృత్తి అయితే అందులో పనిచేయడానికి
5. ఆచారం (కొన్ని తెగలు)
6. బహుభార్యత్వం వల్ల గౌరవం, ఉన్నత స్థానం(కొన్ని తెగలలో)
ఉదా. : తూర్పు ఆఫ్రికాలోని కిక్యూ – 6,7 భార్యలు (మినిమమ్)
7. వేట వృత్తిగల తెగలలో శరీరధారుడ్యం, సాహసం కలవారు, ఆహారం సంపాదించి పోషించగల స్థితిని బట్టి చేసుకోవచ్చు.

**బహుభార్యత్వం 2 రకాలు :**

1. **భగినీ బహుభార్యత్వం :**
ఒకవేళ వివాహం చేసుకున్న తర్వాత స్త్రీ చనిపోతే తనయొక్క అవివాహిత సోదరిని చేసుకోవడం

2. **అభగినీ బహుభార్యత్వం :**
వివాహం తర్వాత స్త్రీ చనిపోతే వేరొక స్త్రీని/స్త్రీలని వివాహం చేసుకోవటం.

**బహుభర్తృత్వం :**

❍ ప్రాచీన సంప్రదాయ వివాహాల్లో ఇదొక రూపం.
❍ ఒక స్త్రీ ఒకరి కన్నా ఎక్కువ మంది భర్తలని కలిగి ఉండడం.
❍ మహాభారత కాలంలో ఇది కనిపిస్తుంది. ద్రౌపది
ఉదా. నీలగిరి – తోడా (పాండవులు)
ఉత్తరఖండ్ – ఖాసా
టిబెట్ – లెప్చాలు
కేరళ – నాయర్లు

**బహుభర్తృత్వంకి కారణాలు :**

❍ స్త్రీల జనాభా తక్కువగా ఉండడం
❍ స్త్రీ శిశువుల మరణాలు పెరగడం
❍ కన్యాశుల్కం, ఓలి వంటి ఆర్థిక అంశాలు ఇమిడి ఉన్న కొన్ని తెగలు
❍ అండమాన్ – కొన్ని తెగల్లో జైవిక కారణాల వల్ల ఆడశిశువులు పుట్టక పోవటం వల్ల.

**బహుభర్తృత్వం 2 రకాలు :**

1. **సోదర బహుభర్తృత్వం :**

❍ అన్నదమ్ములు ఒకే మహిళని చేసుకోవటం. ఉదా. తెగ తోడా

❍ తోడా తెగపై పరిశోధన చేసింది ప్రిన్స్ పీటర్, రివర్స్ రివర్స్ రాసిన గ్రంథం మాన్ ఇన్ ఇండియా అనులోమ వివాహ ఆవిర్భావం, బంధుత్వం, వివాహం అనే వ్యాసాలున్నాయి.

❍ తోడా తెగవారు 'ధనుర్బాణోత్సవం' ద్వారా పితృత్వంని నిర్ణయిస్తారు.

❍ గర్భం దాల్చినపుడు భర్తలలో ఒకరు ధనుర్భాణాలు బహుకరిస్తారు. వారే తండ్రి.

**అసోదర బహు భర్తృత్వం :**

❍ ఒక స్త్రీ సోదరులు కాని వారిని ఎంతమందినైనా వివాహం చేసుకోవచ్చు. ఇది 2 రకాలు.

1. **స్వగోత్రీయ బహుభర్తృత్వం :**
స్త్రీని వివాహం చేసుకున్న పురుషులు అందరూ ఒకే గోత్రంకి చెందిన వారయితే. ఉదా. ఖాసా

2. **స్వగోత్రీయులు కాని బహు భర్తృత్వం :**
వేరువేరు గోత్రాలు కాని పురుషులని పెళ్ళి చేసుకోవడం.
ఉదా. కేరళలోని నాయర్లు
నాయర్ కుటుంబం
నాయర్ కులం, భిన్న వివాహం.
బాలికకి 7–12 సం.లకే వివాహం

❍ దంపతులకి 3 రోజులు ప్రత్యేక ప్రదేశంలో ఉంచుతారు. (శోభనం జరగవచ్చు/జరగకపోవచ్చు) 3 రోజుల తర్వాత ఇద్దరికీ ఆచార స్నానం చేయించి శుద్ధి చేసేవారు.
❍ తరువాత భర్తకి భార్యపై ఎలాంటి అధికారాలు ఉండవు.
❍ కాని ఆ భర్త చనిపోతే కర్మకాండ పాటించి తాళిని తీసేయాలి.
❍ స్త్రీ పుష్పవతి అయ్యాక ఇంటికి వచ్చి ఆమెతో కలయిక చేసేవారు.
❍ స్త్రీకి సంతానం కలిగితే విజిటింగ్ హస్బెండ్ లో ఒకరు పురుషుడు ఖర్చు భరించేవారు. కాని తండ్రిగా పిలువబడరు.
❍ ఈ సమాజంలో తండ్రికి గుర్తింపు లేదు.
❍ ఈ స్త్రీ పిల్లలు కుటుంబంలోని తార్వాడ్ అంటారు. మగదిక్కు ఆ స్త్రీ సోదరుడు.
❍ ఈ నాయర్ వివాహం వృష్టి కుల నిర్మాణానికి దారి తీయును.

**బహుభార్య బర్తృత్వం :**

❍ కొన్ని తెగల్లో ఉంటుంది.
❍ పురుషులకి చాలా భార్యలు, స్త్రీలకి చాలా భర్తలు.



Dr. P.Harish,
Director
Perfect Academy,
Hyderabad

## మెగా జాబ్ మేళాలో 251 మంది విద్యార్థులు ఎంపిక




నరసరావుపేట మేజర్‌న్యూస్: నరసరావుపేటలోని రావిపాడు రోడ్డులోని వాగ్దేవి డిగ్రీ కాలేజీలో మేజిక్ బస్ ఫౌండేషన్ వారి సహకారంతో జరిగిన మెగా జాబ్ మేళాలో 251 మంది విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చాయి. మొత్తం 10 కంపెనీలు వరుసగా టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంకు, పీపుల్ మాక్ క్రెడిట్ కో ఆపరేటివ్ బ్యాంకు, ముతూట్ ఫైనాన్స్, అరబిందో ఫార్మా, మిత్సుబ, ప్రిసైజ్ గ్లోబల్‌టెక్నాలజీస్, టీవీఎస్, డైకిన్, రచెం ఫార్మా కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించగా సుమారు 600మందికి పైగా యువతీ యువకులు పాల్గొన్నారు. వారిలో 251మంది విద్యార్థులు ఉద్యోగాలుకు ఎంపిక య్యారని కళాశాల ప్రిన్సిపాల్ కపిలవాయి రాజేంద్రప్రసాద్ తెలియజేసారు. ఈ మెగా జాబ్ మేళాలో ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న మరియు పూర్తి అయిన యువతీ, యువకులు పాల్గొన్నారని, ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు డిగ్రీ పూర్తి అయిన వెంటనే ట్రైనింగ్‌కి హాజరు అవ్వాలని తెలిపారు. వీరికి సంవత్సరానికి రూ.1,80,000లు నుండి రూ.2,80,000లు వరకు జీతం ఉంటుందని కళాశాల సెక్రటరీ &కరెస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వివిధ కంపెనీల ప్రతినిధులు, కళాశాల డైరెక్టర్స్ కాట్ల రామకోటేశ్వరరావు, ఒగూరి నాగేశ్వరరావు, సురేష్‌బాబు, మద్దుల కోటేశ్వరరావు, పాశం కృష్ణారావు, ఇస్సేపల్లి క్రిష్ణకిషోర్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డెక్కిన మహిళలపై జగన్ జాలిచూపాలి



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్: అంగన్వాడీల కష్టాలు కనిపించడం లేదా..అంగన్వాడీల ఆకలి కేకలు వినిపించడంలేదా రోడ్డెక్కిన మహిళలపై కనికరం లేదా జగనన్నా' అని అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు శనివారం పిడుగురాళ్ల ఆర్ అండ్ బి బంగ్లా ఎదుట రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. అంగన్‌వాడీ ప్రాజెక్టు కార్యదర్శి దేగల శాంతమణి మాట్లాడుతూ గత 12 రోజులుగా అంగన్వాడీలు నిరసన దీక్షలు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ముద్దు నిద్రపోతుందన్నారు. జగనన్న సర్కార్‌లో తమ బతుకు భారమైందని, పనికి తగ్గ వేతనం చెల్లించాలని, తమకు న్యాయంగా ప్రభుత్వం నుంచి రావాల్సిన హక్కుల్ని అడగడం తప్పా అని ప్రశ్నించారు.అంగన్వాడీ సమస్యలు పరిష్కరించకపోతే ఈ సమ్మెను ఉధృతం చేస్తామని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంగన్వాడీ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ఎఫ్‌ఆర్‌ఎస్‌ఎఫ్ ను రద్దు చేయాలని, పెండింగ్లో ఉన్న టిఏ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలు పెంచాలని తమ డిమాండ్లు సాధించేవరకు ఈ సమ్మె కొనసాగుతుందని ఆమె చెప్పారు.

ఈ దీక్షా శిబిరంలో సి.ఐ.టి.యు మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు అంగన్వాడి యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షురాలు షేక్ హజ్రా, అంగన్వాడీలు ఎస్.ఇందిరా, పద్మావతి, హేమలత, అరుణ, మాధవి, నాగమణి, అరుణ కుమారి, రమా, రూతమ్మ, శివ పార్వతి, వెంకటరమణ, శివరంజని, ధనలక్ష్మి, శ్రీలక్ష్మి, లక్ష్మీ దుర్గ రిలే దీక్షలు నిర్వహించారు.

# భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి



పెదకూరపాడు మేజర్ న్యూస్: మండల పరిధిలోని వివిధ గ్రామాలలో,75త్యాళ్లూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీసీతారామచంద్ర స్వామివారి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా శనివారం తెల్లవారుజామున భక్తులు పుణ్య స్థానాల ఆచరించి ఉత్తరద్వారదర్శనం,, దక్షిణావృత శంఖుతీర్థం ఏర్పాట్లు చేసినట్లు వేద పండితులు ప్రధానార్చకులు శ్రీమాన్ పరుచూరి శ్రీనివాసాచార్యులు తెలిపారు. వేకువజామున సుప్రభాతసేవ,, ఉత్తరద్వార దర్శనం విశేష పూజలు దక్షిణావృత శంఖుతీర్థం నిర్వహించి శ్రీనివాసచార్యులు మాట్లాడుతూ విష్ణుమూర్తి తొలి ఏకాదశి యోగనిద్రకి వెళ్లి ముక్కోటి ఏకాదశికి మేల్కొంటారని, ముక్కోటి దేవతలు స్వామిని కొలిచేందుకు దర్శనానికి వస్తారని, అపుడు విష్ణుమూర్తి ఉత్తరద్వారం నుండి దర్శనం ఇస్తారని, అందుకే ముక్కోటి ఏకాదశి అని,,వైకుంఠ ఏకాదశి అని పిలుస్తారని తెలిపారు. తెల్లవారురూఝామున 5 గంటలనుండి భక్తులకు ఉత్తర ద్వారం ద్వారా భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారి దర్శనం చేసుకున్నారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు వివిధ దేవాలయాల్లో సంస్కృతి కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## నారసింహ నామంతో మారుమోగింది మట్టపల్లి

### అశేష భక్తులు ఉత్తర ద్వారం దర్శనము చేసుకున్న భక్తుజనులు

### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



దాచేపల్లి, మేజర్‌న్యూస్: అవతలి ఒడ్డున స్వయంభువుగా వెలసిన మట్టపల్లి శ్రీ లక్ష్మీ నృసింహస్వామి వారి వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు శనివారం రోజు వేదమంత్రోత్సరణతో మంగళవాయిద్యాల మధ్య కొరారి ప్రవేశ అంత్యంత భక్తి వైభోవపేతంగా కనుల పండగ గా వైకుంఠ ఏకాదశి పవిత్రతను చాటుకున్నారు భక్తులు తెల్లవారుజామున నుండే కృష్ణ నదిలో స్నానం ఆచరించి రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేతుడై నారసింహ స్వామి వారిని ఉత్తర ద్వారం నుండి ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి అశేష భక్తులు బారులు తీరి దర్శంచుకున్నారు. ధృవస్వామివారికి లక్ష ఆరెపత్రి పూజ నిర్వహించారు. నాలుగు మాడవీధులలో నారసింహుడు గరుడ వాహనం పై గ్రామ ఉత్సవం భక్తులు యొక్క కరతలధ్వనుల నామస్మరణ మధ్య వైభవంగా జరిగింది భక్తులను సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆలయ అర్చకులు తూమాటి శ్రీనువాసచార్యులు వంశి పద్మనాభాచార్యులు బదిరీనారాయణ చార్యులు పద్మనాభం చార్యులు ఫణిభూషణాచార్యులు జోగాచార్యులు మార్తి నరసింహమూర్తి జానపాటి సీతారామశర్మ ప్రత్యేకపూజ కార్యక్రమాలు స్వామి వారికి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ చెన్నూరి మట్టపల్లి రావు విజయ్ కుమార్ ఆలయ ఈవో సిరికొండ నవీన్ పాలకవర్గం సభ్యులు వైకుంఠఏకాదశి ఉత్సవాలను పరివేక్షించారు. స్వామివారికి అలంక రించిన్న గజ పూల దండ వేలంలో రమేష్ సాయి 5000 వేలుకు దక్కించు కున్నారు. భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు, ఆరోగ్యశాఖ వాళ్ళు వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఆలయ సిబ్బంది నరేంద్ర సీతారామచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు నెలల్లోనే రాష్ట్రానికి జగన్ పీడ విరగడ కాబోతోంది: ప్రత్తిపాటి



చిలకలూరిపేట మేజర్ న్యూస్: వచ్చే ఏడాది2024 ఏప్రిల్‌లోనే సార్వత్రిక ఎన్నికలు రానున్నాయని, ఆ మేరకు ఎన్నికలు సంఘం కూడా కసరత్తు ప్రారంభించింది మాజీమంత్రి, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు శనివారం అన్నారు. మరో నాలుగు నెలల్లోనే రాష్ట్రానికి జగన్ పీడ విరగడ కాబోతోందని ఆయన తెలిపారు. అందుకే రానున్న ఈ నాలుగు నెలలు రాష్ట్రం, రాష్ట్ర ప్రజల భవిష్యత్ రీత్యా చాలా కీలకం అన్న ప్రత్తిపాటి పార్టీ విజయం కోసం కార్యకర్తలంతా సమష్టికృషితో పనిచేయాలని పిలుపునిచ్చారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం పసుమర్రుకు చెందిన మహిళా వాలంటీర్ శనివారం ప్రత్తిపాటి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. మహిళా వాలంటీర్ షేక్ ఇంతియా బేగం, బీసీ నాయకురాలు మురికిపూడి జ్యోతి చిలకలూరిపేటలోని క్యాంపు కార్యాలయంలో తెదేపా కండువా కప్పుకొన్నారు. వీరిని తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే మహిళాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట రూరల్ మండలం అధ్యక్షులు జవ్వాజి మదన్మోహన్, గొట్టిపాటి చైతన్య, దుగ్గింపూడి శ్రీనివాసరావు, పలువురు ఉన్నారు.

## క్రీస్తు మందిరాలు.. ప్రేమకు ప్రతిరూపాలు: క్రిస్మస్ వేడుకకు చర్చిలు సిద్ధం



రెంటచింతల మేజర్‌న్యూస్: చారిత్రక ప్రాశస్త్యమున్న ప్రార్థనా మందిరాలు నేటికీ భక్తజనంతో విరాజిల్లుతున్నాయి.ఏళ్ళు గడిచినా చెక్కుచెదరని నాటి కట్టడాల నిర్మాణ వైభవాన్ని అవి చాటి చెబుతున్నాయి.ఏసుక్రీస్తు జన్మదిన వేడుకల సంబరానికి చర్చిలన్నీ రంగు రంగు విద్యుత్ దీపాలంకరణతో కళకళలాడుతున్నాయి. గురువారం అర్ధరాత్రి నుంచి క్రిస్మస్ సంబరాలు ఆయా ప్రార్థన మందిరాల్లో జరగనున్నాయి. రెంటచింతలలోని కానుక మాతా దేవాలయం,లూథరన్ క్రీస్తు దేవాలయం ప్రాచీన క్రీస్తు మందిరాలుగా పలనాడు ప్రాంతంలో భాసిల్లుతున్నాయి. కానుక మాత దేవాలయం 1859లో నిర్మాణం కాగా, లూథరన్ చర్చి నిర్మాణం జరిగి నూరు సంవత్సరాలు కానుంది. నిత్య ప్రార్థనలతో,ప్రత్యేక ఆరాధన కార్యక్రమాలతో ఆయా దేవాలయాల్లో భక్తజనులు దేవుని కృపకు పాత్రులవుతున్నారు. డిసెంబర్ 24 అర్ధరాత్రి ఏసుక్రీస్తు జనన దృశ్యాలను బొమ్మల కొలువుగా ఏర్పాటు చేశారు.గురువారం రాత్రంతా ప్రత్యేక ప్రార్థనలతో పాటు బైబిల్ పఠనం జరుగు



తుందని నిర్వాహకులు తెలిపారు.పశువుల పాక ఏర్పాటు భక్తజనులను ఆకట్టుకునే రీతిలో ఉంది. క్రీస్తు జననాన్ని సూచించే భారీ క్రిస్మస్ తారలను ఆయా మందిరాల వద్ద ఏర్పాటు గావించారు. క్రిస్మస్ సందర్భంగా ప్రార్థనలు చేసుకునేందుకు వీలుగా ఆయా చర్చిల్లో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.

## సత్యసాయి విద్యావిహార్లో సెమీ క్రిస్మస్ వేడుకలు



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: పట్టణంలోని శ్రీ సత్య సాయి విద్యా విహార్ నందు శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్కెబిఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె. లక్ష్మికుమారి జన విజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షులు కేలం ఆదినారాయణ హాజరయ్యారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కేకును ముఖ్య అతిథులు కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఏసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శనీయం అనుసరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి కన్వీనర్ జక్కు శ్రీనివాసరావు, సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ అక్కినేని అనిల్ పాఠశాల ప్రిన్సిపల్ వై రమాదేవి పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.